పేజీలు :12
వేల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 137 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 18-8-2026 పేజీలు 12 వేల 5/-

## బాంబులేసి పేల్చి పారేస్తాం..

### మిత్రదేశం ఒమన్‌కు ట్రంప్ వార్నింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 :మీడియా టుడే



ఇంటర్నెట్ డెస్క్: హోర్ముజ్ జలసంధిలో భద్రమైన రవాణా మార్గంపై ఒమన్‌తో అవగాహన కుదిరిందని ఇరాన్ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఇరాన్ విషయంలో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నిస్తే బాంబులేసి పేల్చేస్తామని మిత్రదేశం ఒమన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. 'ఒమన్ మధ్యలో అడ్డం వస్తే బాంబులేసి పేల్చి పారేస్తాము' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో శాంతి చర్చలకు సంబంధించి 60 రోజుల గడువు ముగిసిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇరాన్‌తో డీల్ విషయంలో తనకు ఎలాంటి తొందర లేదని కూడా ట్రంప్ అన్నారు. హోర్ముజ్‌లో విధించిన దిగ్బంధనంతో ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి అధికంగా ఉందని అన్నారు. హోర్ముజ్‌లో ఇరాన్ పోర్టుల నుంచి నౌకల రాకపోకలు జరగకుండా యూఎస్ నేవీ అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. ఇక ఒమన్‌తో ఒప్పందానికి సంబంధించి ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి పూర్తి వివరాలు వెల్లడించలేదు. జలమార్గం మ్యాపుపై ఏకాభిప్రాయానికి వచ్చినట్టు మాత్రం చెప్పారు. త్వరలో సంయుక్త ప్రకటన చేసేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఇరాన్‌కు సమీపం నుంచి హోర్ముజ్ జలసంధిలోకి ప్రవేశించి ఒమన్‌కు సమీపం నుంచి బయటకు వచ్చేలా మార్గంపై ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత

### సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: **మీడియా టుడే**

తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత**

పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక



అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసుల పెండింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 17: మీడియా టుడే



దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు వెల్లడించారు. పదేళ్లకు పైగా 519 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 5 నుంచి10 ఏళ్ల మధ్య 754 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసుల సత్వర విచారణపై అమికస్ క్యూరీ తాజాగా సుప్రీంకోర్టుకు 22వ నివేదికను సమర్పించారు. అమికస్ క్యూరీ సమర్పించిన నివేదికలోని వివరాల మేరకు.. సిట్టింగ్ ఎంపీలపై 335 కేసులు పెండింగ్‌లో ఉండగా.. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై 1,222 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ ఎంపీలపై 269 కేసులు.. మాజీ ఎమ్మెల్యేలపై 1,339 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 700 కేసుల దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు. 360 కేసులు మూడేళ్లకు పైగా దర్యాప్తులో ఉన్నాయి. ఇక, లోక్‌సభలోని 543 మంది సభ్యుల్లో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ నివేదిక వెల్లడించింది.

# అరుణ, లక్ష్మణ్ ఔట్

## బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు మొండిచేయి

- ఆంధ్రప్రదేశ్ నేతలకు మూడు పదవులు
- డీకే అరుణ స్థానంలో వైస్ ప్రెసిడెంట్‌గా దగ్గుబాటి పురందేశ్వరి
- ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా లక్ష్మణ్ స్థానంలో అమర్‌పాల్ మౌర్య
- రాంమాధవ్, వసుంధరా రాజే సహా 13 మంది ఉపాధ్యక్షులు
- అన్ని సెల్స్ సంయుక్త ఇన్‌చార్జిగా విష్ణువర్ధన్ రెడ్డి నియామకం
- నబీన్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన 8 నెలలకు కొత్త టీమ్
- అందులో దక్షిణాదిన ప్రాతినిధ్యం దక్కని ఏకైక రాష్ట్రం తెలంగాణ
- త్వరలో కేంద్ర మంత్రివర్గంలో మార్పులు?.. అరుణకు చాన్స్?





న్యూఢిల్లీ, ఆగస్టు 17: మీడియా టుడే

బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన ఎనిమిది నెలల తర్వాత ఎట్టకేలకు నితిన్ నబీన్ తన టీమ్‌ను సోమవారం ప్రకటించారు. అయితే.. ఈ కొత్త బృందంలో తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా చోటు ఇవ్వకుండా బీజేపీ జాతీయ నాయకత్వం రాష్ట్ర పార్టీకి ఝలక్ ఇచ్చింది. దేశంలోని దాదాపు 23 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నేతలకు ఈ టీమ్‌లో అవకాశం కల్పించగా.. దక్షిణాదిన ప్రాతినిధ్యం లభించని ఏకైక రాష్ట్రం తెలంగాణ కావడం గమనార్హం. పార్టీ జాతీయ పదాధికారుల కమిటీలో తెలంగాణ ఒక్కరికి కూడా అవకాశం దక్కకపోవడం రాష్ట్ర బీజేపీ చరిత్రలో ఇదే మొదటిసారి. అదే సమయంలో ఏపీకి చెందిన ముగ్గురు నేతలకు (పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, ఢిల్లీ కోటాలో రాం మాధవ్) పదవులు దక్కాయి. డీకే అరుణ స్థానంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని నియమించారు. అలాగే.. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడుగా ఉన్న కె.లక్ష్మణ్ స్థానంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు అమర్ పాల్ మౌర్యను నియమించారు. ఇక.. పురందేశ్వరితోపాటు, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధరా రాజే సింధియా, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి తీరథ్ సింగ్ రావత్ సహా 13 మందిని పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. జాతీయ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శిగా బీఎల్ సంతోష్, ప్రధాన కార్యదర్శులుగా వినోద్ తావ్డే, సునీల్ బన్సల్.. సంస్థాగత వ్యవహారాల సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్ ను యథాతథంగా కొనసాగించారు. కేంద్ర వాణిజ్యమంత్రి గోయెల్‌ను మరోసారి పార్టీ కోశాధికారిగా నియమించడంతో ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం ఉంటుందా అనే విషయంపై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ఇక.. కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్ లను పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. ఉత్తరప్రదేశ్‌లో అసంతృప్తిగా ఉన్న బ్రాహ్మణ వర్గాలను దృష్టిలో ఉంచుకుని ఆ రాష్ట్రంలో రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన హరీశ్ ద్వివేదికి కూడా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు.

# రాహుల్‌పై విచారణను నిలిపివేయండి

- అలహాబాద్ హైకోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశం
- ఈడీ, సీబీఐ నివేదిక అవసరం లేదని స్పష్టీకరణ
- హైకోర్టు తీరు సహజ న్యాయసూత్రాలకు వ్యతిరేకంగా ఉందని ఆక్షేపణ
- ఆదాయానికి మించిన ఆస్తుల అంశంలో కాంగ్రెస్ నేతకు ఊరట



**న్యూఢిల్లీ, ఆగస్టు 17: మీడియా టుడే**

ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి పెద్ద ఊరట లభించింది. ఈ అంశంలో ఆయనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై విచారణను నిలిపివేయాలని అలహాబాద్ హైకోర్టు (లఖ్‌నవ్ బెంచ్)ను సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఈ కేసులో సీబీఐ, ఈడీలు అలహాబాద్ హైకోర్టుకు ఎలాంటి నివేదిక సమర్పించొద్దని స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రాహుల్ తరఫున సీనియర్ అడ్వొకేట్ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. బీజేపీ కార్యకర్త ఎస్. విఘ్నేశ్ శిశిర్‌తోపాటు సీబీఐ, ఈడీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. రాహుల్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల విషయం అంత తీవ్రమైనది అయితే దర్యాప్తు సంస్థలు మౌనంగా ఎందుకు ఉన్నాయి? అని సీబీఐ, ఈడీల తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజును సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఏదైనా కేసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నప్పుడు దర్యాప్తు సంస్థలు సొంతంగా చర్యలు చేపట్టొచ్చని, కోర్టు ఆదేశాల కోసం ఎందుకు నిరీక్షించాయని నిలదీసింది. అలాగే, రాహుల్ వాదనలు వినకుండా అలాహాబాద్ హైకోర్టు ఏకపక్షంగా ఆదేశాలు ఇవ్వడాన్ని తప్పుబడుతూ.. ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త ఎస్. విఘ్నేశ్ పిటిషన్ ఆధారంగా.. రాహుల్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సీబీఐ, ఈడీలకు అలహాబాద్ హైకోర్టు మే 12న ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

## ఈ-10 పెట్రోల్‌ను మళ్లీ తేవాలి

- అన్ని బంకుల్లో ఈ-20తో పాటు అందుబాటులో ఉంచాలి
- అప్పుడే వాహనదారుల్లో ఉన్న ఆందోళన తొలగిపోతుంది
- ఈ-20తో ఇంజన్లు పాడవ్వవు.. కానీ వేడెక్కే అవకాశం ఉంది
- ఓ పత్రికకు కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు
- అనంత నాగేశ్వరన్ వ్యాసం - ఈ అభిప్రాయాలు తన వ్యక్తిగతమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17:




దేశవ్యాప్తంగా ఈ-20పై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు(సీఈఏ) అనంత నాగేశ్వరన్ కీలక, ఆసక్తికర సూచనలు చేశారు. వాహన దారుల ఆందోళన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ10 పెట్రోల్‌ను మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని అభిప్రా యపడ్డారు. ఈ-20తో పాటు ఈ-10 ఇంధనం కూడా అందుబాటులో ఉండాలన్నారు. అప్పుడే వాహనదారుల్లో ఆందోళన తొలగిపోతుందని పేర్కొన్నారు. అయితే, ఈ20 పెట్రోల్‌తో వాహనాల ఇంజన్లు దెబ్బతింటాయన్న అనుమానాలను ఆయన కొట్టిపారేశారు. కానీ, ఇథనాల్ బ్లెండింగ్ ఇంధనం వల్ల అవి బాగా వేడెక్కే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఈ20 పెట్రోల్‌తో పాత టూవీలర్లలోని రబ్బరు సీల్స్ పాడవుతాయన్నారు. ఈ మేరకు అనంత నాగేశ్వరన్, కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం కన్సల్టెంట్ ఆకాశ్ పూజారీతో కలిసి ఇండియన్ ఎక్స్‌పట?స్రలో వ్యాసం రాశారు. కేంద్రప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో ఉన్న ఓ అధికారి ఈ20 పెట్రోల్‌పై స్పందించడం ఇదే మొదటిసారి. బీఎస్-4 మోడల్ కంటే ముందువి 8కోట్ల టూవీలర్లు ఇంకా రోడ్లపై తిరుగుతున్నాయని అనంతనాగేశ్వరన్ అంచనా వేశారు. ఈ-20 విషయంలో మైలేజీ, ఇంజన్ల కంటే ముఖ్యమైన అంశం పంటల సాగులో మార్పులు అని చెప్పారు. వంట నూనెల దిగుమతులను పెంచుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఇథనాల్ తయారీలో మొక్కజొన్న పంట ప్రధానంగా ఉందని గుర్తు చేసిన ఆయన, కేంద్రం ప్రోత్సాహంతో ప్రజలు దీన్ని సాగు చేయడానికే మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. ఫలితంగా సోయా, వేరుశనగ, ఆవాలు లాంటి నూనె పంటల సాగు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే మొక్కజొన్న, చెరకు పంటలు పండించడానికి నీళ్లు చాలా అవసరమని ఆ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందని సూచించారు.

# ఎన్‌టీఏ ప్రక్షాళన..

## 50 మందికి పైగా సిబ్బంది తొలగింపు..!



**న్యూఢిల్లీ: మీడియా టుడే** నీట్ యూజీ -2026 పేపర్ లీక్, యూజీసీ నెట్ పరీక్షలో లోపాలు.. పరీక్షల రద్దు.. ఇలా వరుస పరిణామాలతో కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్‌టీఏ ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే దాదాపు 50 మందికి పైగా సిబ్బందిని తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీరి స్థానంలో 10 కొత్త వృత్తిపరమైన పోస్టులు ఏర్పాటు చేసి, నియామకాలు చేపట్టాలని ఎన్‌టీఏ భావిస్తోందని సమాచారం. ఈ క్రమంలోనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి.. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దీప్తి గౌర్ ముఖర్జీ, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్‌టీఏ తమ సమగ్ర పరీక్షా విధానాన్ని సంస్కరించడానికి తీసుకున్న చర్యల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. 50 మందికి పైగా చీూా సిబ్బందిని తొలగించి.. 10 కొత్త వృత్తిపరమైన కీలక పోస్టులకు ప్రకటనలు జారీ చేసి, నియామకాలు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. వీటిలో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, టెస్ట్ సెక్యూరిటీ జనరల్ మేనేజర్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ సైకోమెట్రిక్స్ జనరల్ మేనేజర్ వంటి పోస్టులు ఉండనున్నాయి. సైబర్-సెక్యూరిటీ, సైకోమెట్రిక్స్, ప్రశ్నపత్ర రూపకల్పన, ఇతర ప్రత్యేక రంగాల కోసం చీూా ప్రైవేట్ రంగం నుండి డొమైన్ నిపుణులను కూడా తీసుకోనున్నట్లు సమాచారం. నిర్ధారిత పరీక్షా నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చూడాలని, కాన్ఫిడెన్షియల్ ఆపరేషన్స్ (జూచీూూ) నిర్మాణాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని ఎన్‌టీఏను కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆదేశించారు.పరీక్షా ప్రక్రియలపై సమగ్ర ఆడిట్ నిర్వహిం చి, తీసుకున్న చర్యలపై సమర్పించాలని ఎన్‌టిఏను కోరారు.

# నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, అరుదైన రాయి పేరిట మోసం

## - ఆరుగురిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 17:** నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, మహిమలు ఉన్నాయంటూ ప్రచారం చేసిన ఒక రాయిని అధిక ధరలకు విక్రయించి అమాయకులను మోసం చేసేందుకు యత్నిస్తున్న ఆరుగురి ముఠాను జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ మరియు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఉమ్మడిగా దాడి చేసి పట్టుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఐఖా) గాయక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు. శనివారం (15-08-2026) రోజున కాటేదాన్‌లోని లక్ష్మిగూడ ప్రాంతంలో కొనుగోలుదారుల కోసం వేచి చూస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ దాడి నిర్వహించారు.లికేసు పూర్వాపరాలు:పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం --- మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేటకు చెందిన కేతావత్ రాజు అలియాస్ కట్టప్ప, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన పి. నరసింహ, వడత్య కుమార్, ప్రవీణ్ సింగ్, మంగళి బసవ నరేష్ మరియు వేములవాడకు చెందిన సిద్ధాంతి చల్లా రవి ఒక ముఠాగా ఏర్పడ్డారు.2024లో పి. నరసింహ అనే వ్యక్తి వేములవాడకు చెందిన చల్లా రవి, కొండపల్లి భిక్షపతి వద్ద నుంచి నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహాన్ని రూ. 10,00,000లకు కొనుగోలు చేసి మోసపోయాడు. ఆ తర్వాత ఆ విగ్రహాన్ని వడత్య కుమార్‌కు అందజేశాడు. దాంతో తామంతా ఒక గుంపుగా ఏర్పడి, ఆ నకిలీ విగ్రహానికి దివ్యశక్తులు ఉన్నాయని, అదృష్టాన్ని తీసుకొస్తుందని నమ్మబలికి అమాయకులకు భారీ ధరలకు విక్రయించాలని ప్లాన్ చేశారు.ఇదే సమయంలో కేతావత్ రాజు తన వద్ద ఒక అరుదైన గులాబీ రంగు రాయి ఉందని, దాన్ని కూడా అధిక ధరకు విక్రయించవచ్చని భావించి ముఠాలో చేరాడు. శనివారం కాటేదాన్, లక్ష్మిగూడ సమీపంలో ఈ నకిలీ విగ్రహం మరియు రాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.లిఅరెస్ట్ అయిన నిందితులు:(1): కేతావత్ రాజు అలియాస్ కట్టప్ప (38): కార్ డ్రైవర్, చౌదూర్ (గ్రామం), నవాబ్‌పేట, మహబూబ్‌నగర్ జిల్లా.(2): వడత్య కుమార్ (34): కార్ డ్రైవర్, లక్ష్మిగూడ, కాటేదాన్, హైదరాబాద్.(3): ప్రవీణ్ సింగ్ (34): డ్రైవర్, మధుబన్ కాలనీ, కాటేదాన్, హైదరాబాద్.(4): మంగళి బసవ నరేష్ (38): కార్మికుడు, లక్ష్మిగూడ, కాటేదాన్, హైదరాబాద్.(5): పి. నరసింహ (45): కార్ డ్రైవర్, లక్ష్మిగూడ, కాటేదాన్ (స్వస్థలం: లోయపల్లి, మంచాల్, రంగారెడ్డి జిల్లా).(6): చల్లా రవి (38): జోతిష్యుడు, చీర్లవంచ, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా.స్వాధీనం చేసుకున్న సొత్తు: (1): ఒక నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం(2): ఒక గులాబీ రంగు రాయి (Pink Colour Stone)(3): ఎర్టిగా (Ertiga) వాహనం (టూ 04 దీ 0549)(4): ఐదు మొబైల్ ఫోన్లు (5): మూడు రసాయన ద్రావణాల బాటిళ్లు (Unknown Liquid Bottles)(6): రెండు ఎరుపు రంగు తువాళ్లు.జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఛెత్రి యాదేందర్, సబ్-ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ రెడ్డి బృందం మైలార్‌దేవ్‌పల్లి పోలీసులతో కలిసి ఈ అపరేషన్ నిర్వహించారు. నిందితులను స్వాధీనం చేసుకున్న సొత్తుతో సహా తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ (ూనూ)కు అప్పగించారు.

# సైబర్ అవగాహనలో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

## 'సురక్షా కా తిరంగా' కార్యక్రమంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున చేతుల మీదుగా పురస్కారం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 17 :** ఆన్ లైన్ సైబర్ నేరాలను నిరోధించేలా నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ వీడియో, రీల్ పోటీలో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అగ్రస్థానం సాధించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) తన స్పార్క్ (అవగాహన, బాధ్యతాయుతమైన సైబర్ స్పేస్ కోసం విద్యార్థి కార్యక్రమం)లో భాగంగా 'సురక్షా కా తిరంగా: అప్రమత్తంగా ఉండండి, క్షుణ్ణంగా తెలుసుకోండి, సైబర్ సురక్షితంగా ఉండండి' పేరిట బంజారాహిల్స్ లోని ఇంటిగ్రెటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఈ పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున, తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాదులో పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ సహా పలువురు ప్రముఖులు, సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు.'మోసాల నుంచి స్వేచ్ఛ' అనే ఇతివృత్తంతో స్వాతంత్ర్య దినోత్సవ సైబర్ అవగాహన ప్రచారంలో భాగంగా, విద్యార్థులు, ప్రజలు సురక్షితమైన డిజిటల్ పద్ధతులను అవలంబించేలా, సైబర్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రోత్సహించడానికి, ఆన్ లైన్ మోసాలను నివారించడంపై అవగాహన కల్పించడానికి టీజీసీఎస్బీ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లఘు వీడియో, రీల్ పోటీని నిర్వహించింది. హైదరాబాదు ప్రాంగణంలోని గీతం స్పార్క్ క్లబ్ ఈ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని, తమ ప్రభావవంతమైన సృజనాత్మక ప్రదర్శనకు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సైబర్ భద్రతను, బాధ్యతా యుతమైన డిజిటల్ ప్రవర్తనను ప్రోత్సహించడంలో వారు చేసిన కృషికి గుర్తింపుగా, ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. సైబర్ అవగాహన ప్రచారానికి విద్యార్థులు చేస్తున్న కృషికి మద్దతునిచ్చిన సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాలరెడ్డి సహకారంతో గీతం జట్టు ఈ పోటీలలో పాల్గొంది. సురక్షితమైన, మరింత బాధ్యతాయుతమైన డిజిటల్ వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో చేపట్టిన ఈ పోటీలలో విద్యార్థులు చూపిన సృజనాత్మకత, అవగాహన, చురుకైన భాగస్వామ్యానికి గీతం నాయకత్వం వారిని అభినందించింది. ఈ విజయం, గొప్ప సామాజిక చైతన్యం కల్పించడం కోసం తమ జ్ఞానాన్ని, ప్రతిభను వినియోగించడంలో గీతం విద్యార్థులకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ణన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు గీతంకు గర్వకారణమే గాక, సైబర్ అవగాహన, బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం, సామాజిక ప్రాముఖ్యత గల కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యంపై విశ్వవిద్యాలయం నిరంతరం చూపుతున్న ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది.

# ఉమ్మడి నల్గొండ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 17:** ఉమ్మడి నల్గొండ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ పిఎసి సమావేశం భువనగిరి పట్టణంలోని న్యూ వివేరా హోటల్‌లో జరగగా భువనగిరి జిల్లాకు సంబంధించిన అంశాలపై డీసీసీ అధ్యక్షులు,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పౌరసరఫరాలు,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్లు-భవనాలు ఒ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన వివిధ కమిటీల ఏర్పాటు, తాజా రాజకీయ పరిస్థితులు,ఎస్ ఐ ఆర్ ఫేజ్-2 కార్యాచరణ,పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం,ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ,ఎస్ ఐ ఆర్ ఫేజ్-2 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. అలాగే పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్లు, పీసీసీ జనరల్ సెక్రటరీలు, ఐ వై సి జిల్లా అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ,మహిళా విభాగాల జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అపరిశుభ్రత చెత్త గూర్చి ప్రజావాణిలో వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా
మీడియా టుడే,ఆగస్టు 17: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట పట్టణంలోని దుబ్బాక రోడ్డులో ఉన్న స్మశాన వాటిక, వెంకట్రామయ్య చిన్న చెరువు అలుగు వద్ద పరిసరాలు అన్నిటిని అపరిశుభ్రతకు గురి చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని ప్రజావాణిలో వినతి... ఇక్కడ చెత్త వేయడం మూలంగా పందులకు, కుక్కలకు,కోతులకు ఆవాసాలుగా మారాయి. రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనాల పై దాడి చేస్తూ వాహనదారులను గాయపరుస్తున్న సంఘటనలు కూడా నెలకొన్నాయి. రామన్నపేట పట్టణానికి చెందిన కొందరు పాత ఇనుప సామాను వ్యాపారస్తులు ఇనుప సామాను కొనుగోలు ద్వారా వచ్చిన వ్యర్థాలను,ట్రాక్టర్ యాజమాన్యాలు పాత ఇల్లు కూలగొట్టడం ద్వారా వచ్చిన వ్యర్థాలను, యాటలను కోసే వారు, మాంసాన్ని విక్రయించేవారు అందులో వచ్చే తోలు,బొక్కలు ఇతర వ్యర్థాలను,కొందరు వ్యక్తులు తమ ఇండ్లలో వచ్చే చెత్త ఇతర వాటిని ఈ ప్రాంతంలో వేయడం వల్ల ఇది డంపు యార్డ్ గా మారిపోయింది.స్మశాన వాటిక మొత్తం అపరిశుభ్రంగా తయారై దుర్గందాన్ని వెదజల్లుతూ పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చెరువు అలుగు పోసే ప్రాంతంలోనే ఇవి వేయడం వల్ల చెరువు నుండి అలుగు పారితే నీరు పోవడానికి ఇబ్బందులు ఏర్పడి చెరువు కట్టకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. కావున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచి ,చెత్తను వేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో పట్టణ ప్రజలు కోరినారు.

# దాసిరెడ్డి గూడెం గ్రామంలో ఎల్ నినో పై
# రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఇఓ : స్వప్న

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు :17** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామంలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఇఓ స్వప్న మాట్లాడుతూ రైతులు ఒక ఎకరా వరి పండించే నీటితో మూడు నాలుగు ఎకరాలు ఆరుతడి పంటలు పండించ వచ్చునని తెలియజేశారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న దగ్గర వరికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరా వరి పంటకు కావాల్సిన నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అపర్ణ, గ్రామ రైతులు రావుల పద్మా రెడ్డి, ఫకీరు అనంతరెడ్డి, నారి సత్తయ్య, శ్యామల పాపయ్య, దంతూరి నరేష్ కుమార్,



లింగస్వామి, బాలగోని నరసింహ, రాపోలు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా, కల్యాణలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలి: బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ రమాదేవి డిమాండ్



**తానూర్:** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, కల్యాణలక్ష్మి పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు.?ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న వారు ప్లేకార్డులు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. రైతులు, పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిలిచిపోయిన పథకాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ మహేందర్ నాథ్‌కు అందజేశారు.?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య నాయకులు గోపాల్ స్వామి, గజేందర్ పటేల్, షానవాజ్, సంజు రెడ్డితో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీఓ శ్రీధర్



తానూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీధర్, తహశీల్దార్ మహేందర్ నాథ్ సూచించారు, సోమవారం చేపట్టిన ప్రజావాణిలో అర్జీదారుల నుంచి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు ,అధికారులు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోఎర్రయ్యనిసన్మానించిన ఏఎంసీచైర్మన్.సీతారాములు



**నేలకొండపల్లి ఆగస్టు 17 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య ఉత్తమ ఎండిఓగా ఎంపికై 80వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాకలెక్టర్. చేతులమీదుగా ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంసా పత్రంఅందుకోవడం జరిగింది .దీన్నిపుర స్కరిం చుకొనినేలకొండపల్లి మండల పరిధిలోని కొత్త కొత్తూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. గ్రామపంచాయతీ సర్పంచ్.మాలోత్. కళావతి.గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. పంచాయతీ సెక్రెటరీ రవి. గ్రామ నాయకులు మాలోతుఅయోధ్యరామయ్య. కలిసి ఘనంగా సన్మానించారు.

# వికలాంగురాలు నూకమళ్ళ లక్ష్మికి ఆర్థికసహాయంఅందించిన భక్త రామదాసు సొసైటీ

**నేలకొండపల్లి ఆగస్టు 17 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి ఎస్సీ బీసీ కాలనీకిచెందినవికలాంగురాలు నూకమళ్ళలక్ష్మి(వితంతువురాలు) కినేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలోసోమవారంసర్వీస్ సొసైటీ కార్యాలయంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.పొన్నగాని శ్రీనివాస్ మానవతాదృక్పథంతో 500 రూపాయలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య. కోశాధికారి దండ రవీంద్రబాబు.గేల్లా జగన్మోహన్రావు.పొన్నగాని శ్రీనివాస్.యలమద్ది లెనిన్.వెంకటాచారి.షేక్ ఖాసిం సాహెబ్.రేరా నరసింహారెడ్డి. కట్టుకోల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# 3నెలలఉచితసన్నబియ్యంపం పిణీ

## కార్యక్రమాన్నిప్రారంభించిన గ్రామ సర్పంచ్ బోయిన వేణు



**నేలకొండపల్లి ఆగస్టు 17 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండల పరిధిలోనిరాయిగూడెం గ్రామంలోసోమవారంతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పౌరసరఫాల శాఖ ద్వారా అందిస్తున్న. 3నెలల ఉచిత సన్న బియ్యం కార్యక్రమం పొదుపు స్నేహ గ్రూప్ ద్వారా అందిస్తుంది. ఈరోజు గ్రామ ప్రజలకుగ్రామ సర్పంచ్ బోయిన వేణుముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరావు.కట్టు కాసారం సర్పంచ్ బాణావతి సైదులు. నాలుగో వార్డ్ నెంబర్ లు కాలింగి వీరబాబు. లక్క నాగరాజు.కోసూరిపానకాలు.కోసూరి రాజబాబు. బోయిన గురవయ్య.బోయిన రేణుకారావు. ఇరగ దిండ్ల నాగరాజు.బోయిన నరసింహారావు.బోయిన బ్రహ్మం.లింగంరామకృష్ణ.బోయిన కిట్టయ్య. తీగ సైదులు. వై కమలాకర్.బోయిన నాగరాణి. స్నేహ గ్రూపు సభ్యులు మేకల భద్రమ్మ.బోయినమాణిక్యం.బోయిన శ్రీలత మేకల లక్ష్మి మేకల శ్రావణి.పంది టిఉత్తరమ్మ. పెట్టూరిసుకన్య. అడికోప్పుల లీలావతి.దుగ్గిత్రివేణి. తదితరులుపాల్గొన్నారు.

## ప్రతిపాదన రద్దు చేయాలని ఎంపీడీవో వినతి పత్రం



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి ఆగస్టు 17**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం జంగమయిపల్లి,, పామిరెడ్డిపల్లి జంట గ్రామస్తులు, రైతులు ఈ రోజు ప్రజాపాలనలో భాగంగా జంగమాయపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ 11.33 కె.వి సబ్ స్టేషన్ నుండి అంకూర్ గ్రామానికి లైను తీసుకువెళ్లాలని ప్రతిపాదనలో ఉన్నందున వెంటనే అట్టి ప్రతిపాదన రద్దు చేయాలని, ఇప్పటికే మా పంట పొలాల్లో చాలా కరెంటు వైర్లు వెళ్ళావని 11.33 కె.వి లైన్ వెళ్లినట్లయితే రెండు గ్రామాల ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని వెంటనే అట్టి ప్రతిపాదన రద్దు చేయాలని ఎంపీడీవో వినతి పత్రం సమర్పించినారు రైతులు జి నగేష్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మోహన్ గౌడ్ చంద్రమ్మ రామ్ రెడ్డి గాలి అన్న వెంకటయ్య శ్రీను రమేష్ రాములు చంద్రయ్య సత్యం తదితరులు పాల్గొన్నారు

## రోటరీ భువనగిరి క్లబ్ అఫ్ సెంట్రల్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 17:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో మెంబర్షిప్ రీజినల్ చైర్మన్ కాకతీయ కెపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ ఔషపూర్ రొ డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో 30 వేల రూపాయల విలువగల అంగ వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ రోపక్కిరు కొండల్ రెడ్డి,రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు ఎం ఏ రహీం హాజరై వారికి వీల్ చైర్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడతామని నిరుపేద కుటుంబాలకు ఈ క్లబ్ ఎప్పుడు వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రొ.బద్దం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి, రొటేరియన్ కే పద్మా రెడ్డి కోశాధికారి, జిల్లాల కొండల్ రెడ్డి మాజీఅధ్యక్షులు,కౌన్సిలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 17: రామన్నపేట,ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చక్కని క్రమశిక్షణను అలవర్చుకోవాలని, అదేవిధంగా ఒక దేశం సార్వభౌమాధికారానికి ప్రతీకగా ఉండే జాతీయ జెండాను గౌరవించడంతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు.దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల జీవితాలనుండి స్ఫూర్తిని పొంది తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి సునీతతో పాటు అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

**అమీన్‌పూర్, ఆగస్టు 17 (మీడియా టుడే)**



:అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. గండిగూడెం చౌరస్తా ప్రాంతంలో ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ల చిన్నారిని రఘునాథ్ (48) అనే వ్యక్తి అక్కడి నుంచి తీసుకెళ్లాడు. అనంతరం చిన్నారిని సుమారు 500 మీటర్ల దూరంలోని ఐలాపూర్ తండా శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.చిన్నారి ఏడుపు విన్న గండిగూడెంకు చెందిన శశికుమార్ (27) అక్కడికి వెళ్లి నిందితుడిని గమనించాడు. వెంటనే చిన్నారిని రక్షించి, తన స్నేహితుడు నవీన్‌కు సమాచారం అందించి సహాయం పొందాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌ను రూపుమాపే కుట్రలను తిప్పికొడతాం

### పేదింటి ఆడబిడ్డల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు: సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియా టుడే రిపోర్టర్ )**
**ఆగస్టు 17 న్యూస్,**

మహేశ్వరం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డ వివాహం అంటే తల్లిదండ్రులకు ఎంతటి ఆర్థిక భారమో అందరికీ తెలుసని అన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఈ పథకాలు వేలాది పేద కుటుంబాలకు అండగా నిలిచాయని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆమె ఆరోపించారు.కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకానికి సంబంధించి లబ్ధిదారులకు చెల్లించాల్సిన మొత్తాలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయకుండా, వాటిని మరింత పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన కోర్టు వ్యవహారంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, పేదల ప్రయోజనాలను కాపాడే విధంగా కౌంటర్ దాఖలు చేసి పథకాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు."కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను రూపుమాపాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాల కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటం చేస్తాం. పథకాన్ని పూర్తిస్థాయిలో కొనసాగించే వరకు మా పోరాటం ఆగదు" అని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి.. పేదింటి ఆడబిడ్డలకు న్యాయం చేయాలి!ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల పరిరక్షణకు బీఆర్ఎస్ ధర్నా

### బాలాపూర్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగస్టు 17 న్యూస్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు, మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గౌరవ సబితా ఇంద్రారెడ్డి గారి సూచనలతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాపూర్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే దిశగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దు చేయాలనే ఆలోచన చేయడం బాధాకరమన్నారు.కరోనా వంటి కష్టకాలంలోనూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధంగా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలు తగిన సమయంలో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకువస్తారని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్‌కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు అబ్బనమోని గోపి యాదవ్, బొమ్మకంటి దయానంద ముదిరాజ్, బుచ్చిరెడ్డి రవీందర్‌రెడ్డి, హతీరాం నాయక్, కంటెస్టెడ్ ఎంపీటీసీ కర్రె వెంకటేష్ కురుమ, ఉద్యమకారుడు కేతరాజు శంకర్, పార్టీ నాయకులు దుంపల ప్రభాకర్, బెల్లీ మల్లేష్ యాదవ్, రజినీకాంత్ ముదిరాజ్, సోషల్ మీడియా ప్రతినిధి భూతరాజు చందు, శివకృష్ణ ముదిరాజ్, సలీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.అలాగే మహిళలు, మైనారిటీ మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# ఎంతకాలం ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూడాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న మోతే మండల ప్రజలకు అందని ద్రాక్షగా మారిన ఇందిరమ్మ ఇండ్లు...**

**పేద ప్రజల గోస ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి పట్టదా?**

**అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం....**

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లిసైదులు విమర్శ**



**మోతే ఆగస్టు 17 మీడియా టుడే-:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న మోతే మండలంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యకుండా స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మోతే మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పేదలు ఇంకా ఎంతకాలం ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూడాలని ఆయన ప్రశ్నించారు.మోతే మండలం పట్ల స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిర్లక్ష్య వైఖరిని విడనాడి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యానికి తావులేకుండా ఇందిరమ్మ కమిటీలతో కాకుండా సంబంధిత ప్రభుత్వ అధికారులతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, నిజమైన అర్హులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.పేదలకు సొంత ఇల్లు అనేది దయతో ఇచ్చే వరం కాదని, అది వారి హక్కు అని సైదులు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇళ్ల మంజూరులో జాప్యం చేయడం పేదల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.ఇళ్ల మంజూరులో జాప్యం చేస్తే పేదల ఆగ్రహాన్ని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చవిచూడాల్సి వస్తుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం. అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని మట్టి పెళ్లి సైదులు హెచ్చరించారు.మోతే మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు సీపీఎం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోత్ లచ్చిరాం నాయక్, దోసపాటి శ్రీను, ఎర్రబోయిన మల్సూర్, నాయకులు వెలుగు మధు, గురజాల ఈదయ్య, మేకల ఉపేందర్, జిల్లా పెళ్లి నాగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏడునూతుల ఐకేపీలో ధాన్యం కొనుగోలు గోల్ మాల్

**రైతుల వద్ద నుండి16,330 క్వింటాళ్ల కొనుగోలు - ఆడిట్‌లో 17,164 చూపించిన క్వింటాళ్లు!**

**834 క్వింటాళ్ల తేడాపై ఆరోపణలు. - నకిలీ ట్రక్‌షీట్లు, తూకాల్లో అక్రమాలంటూ రైతుల ఆందోళన**

**సమగ్ర విచారణ కోసం గ్రామస్తుల డిమాండ్**

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఆగష్టు 17: కొడకండ్ల మండల పరిధిలోని ఏడునూతుల గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 2025-26 యాసంగి సీజన్ కొనుగోళ్లపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణానికి, ఆడిట్ లెక్కల్లో చూపిన వివరాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లు కమిటీ సభ్యురాలు మచ్చ స్వాతి, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నకిలీ ట్రక్‌షీట్లు, తూకాల్లో అక్రమాలు, కీలక రికార్డులు కనిపించకపోవడంపై వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**లెక్కల్లోనే 834 క్వింటాళ్ల 'తేడా'!**

రైతుల నుంచి 16,330 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెబుతుండగా.. ఆడిట్‌లో మాత్రం 17,164 క్వింటాళ్లుగా చూపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం 834 క్వింటాళ్ల వ్యత్యాసం కనిపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అదనంగా చూపిన ధాన్యానికి సంబంధించిన వివరాలు ఏమిటో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**పంట పండించని వారి పేర్లతో ట్రక్‌షీట్లా?**

పంట సాగు చేయని వ్యక్తుల పేర్లతో ట్రక్‌షీట్లు సృష్టించి బిల్లులు చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు, రవాణాకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే అసలు విషయం బయటపడుతుందని చెబుతున్నారు.

**42 కిలోల' తూకంపై రైతుల గగ్గోలు**

కొనుగోలు సమయంలో 42 కిలోల తూకం పేరిట రైతులకు నష్టం కలిగించారని ఆరోపణలు ఉన్నాయి. తూకాల నమోదు, కొనుగోలు వివరాలను అధికారులు పరిశీలించి నిజానిజాలు తేల్చాలని రైతులు కోరుతున్నారు.

**రికార్డులు అడిగితే.. 'పోయాయి'!**



కొనుగోళ్లలో అవకతవకలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ గ్రామస్థులు రికార్డులు చూపాలని కోరగా.. అవి పోయాయని నిర్వాహకులు చెబుతున్నట్లు ఆరోపిస్తున్నారు. కీలక పత్రాలు అందుబాటులో లేకపోవడంపై గ్రామస్థులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల విచారణతోనే అసలు లెక్క తేలేనా?**

కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ధాన్యం రాక, కొనుగోలు, తూకాలు, ట్రక్‌షీట్లు, బిల్లులు, రవాణా, ఆడిట్ రికార్డులపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో వాస్తవమెంతో తేల్చి.. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# హెచ్ఐవీ, ఎస్‌టీఐలపై అవగాహనతో పాటు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - -ఇండియా ఫైట్స్ హెచ్ఐవీ అండ్ ఎస్‌టీఐ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

-గోప్యమైన స్వీయ అంచనా కోసం క్యూఆర్ కోడ్ వినియోగించుకోవాలి.

-1097 జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ద్వారా ఉచితంగా గోప్యమైన సహాయం పొందవచ్చు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

హెచ్ఐవీ, ఎస్‌టీఐలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు, అనుమానం ఉన్నప్పుడు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. హెచ్ఐవీ, లైంగికంగా సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, సకాలంలో పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించేందుకు చేపడుతున్న 'ఇండియా ఫైట్స్ హెచ్ఐవి అండ్ ఎస్టీఐ'ప్రచారంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ హెచ్ఐవీ లేదా ఎస్‌టీఐలకు సంబంధించి ఏవైనా సందేహాలు, అనుమానాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా తమ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన పొందాలని సూచించారు. అవసరమైన వారు సకాలంలో పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు తగిన చికిత్స, సేవలు పొందాలని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా గోప్యమైన స్వీయ అంచనాజాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో ) ఆధ్వర్యంలో బ్రేక్ ఫ్రీ ప్రచారంలో భాగంగా హెచ్ఐవీ, ఎస్‌టీఐలకు సంబంధించిన డిజిటల్ స్వీయ అంచనా సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అధికారిక ప్రచార పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి, వ్యక్తిగత ఆరోగ్యం, వ్యాధుల బారిన పడే ప్రమాదానికి సంబంధించిన సులభమైన ప్రశ్నలకు గోప్యంగా సమాధానాలు ఇవ్వడం ద్వారా స్వీయ అంచనా చేసుకోవచ్చని వివరించారు. స్వీయ అంచనా అనంతరం అవసరమైన నివారణ చర్యలు, ఆరోగ్య సంబంధిత మార్గదర్శకాలు, సమీపంలోని పరీక్షా కేంద్రాలు, ఇతర వైద్య సేవల వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

**1097 జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ద్వారా సేవలు:**

హెచ్ఐవీ, ఎస్‌టీఐలకు సంబంధించిన సందేహాలు, సమాచారం లేదా సహాయం కోసం 1097 జాతీయ టోల్‌ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఈ సేవ ద్వారా గోప్యంగా, ఉచితంగా అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం పొందవచ్చని పేర్కొన్నారు. హెచ్ఐవీ, ఎస్‌టీఐలపై అపోహలు, భయాలను తొలగించి ప్రజల్లో సరైన అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణి లో పౌరసమాజం నుంచి 43 వినతిపత్రాలు

టౌన్ ప్లానింగ్ విభాగంలో అత్యధికంగా 28 వినతిపత్రాలు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 17:

పౌరసమాజం తమ సమస్యలను నేరుగా కార్పొరేషన్‌కు తెలియజేసేందుకు వీలుగా సోమవారం సైబరాబాద్ మున్సిపల్ అధికారులు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మొత్తం 43 వినతిపత్రాలు పౌరసమాజం నుంచి అందాయి అని అన్నారు. (1): ఇంజనీరింగ్ -- 10(2): ఎంటమాలజీ (కీటక శాస్త్రం) -- 1(3): పారిశుద్ధ్యం -- 1(4): టౌన్ ప్లానింగ్ (పట్టణ ప్రణాళిక) -- 28(5): అర్బన్ బయోడైవర్సిటీ (పట్టణ జీవవైవిధ్యం) -- 3ప్రతి సమస్యను ఒక ప్రత్యేకమైన గ్రీవెన్స్ ఐడి మరియు ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేయడం జరుగుతుంది అని అధికారులు అన్నారు. దీనివల్ల పౌరులు తమ వినతిపత్రం యొక్క స్థితిని తెలుసుకోగలుగుతారు. సంబంధిత శాఖలను ఈ సమస్యలను పరిశీలించి, సకాలంలో పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# దొంగల ఆటకు చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు

- 25 దొంగతనాల్లో ఐదుగురు నిందితుల ప్రమేయం.16 కేసుల్లో చోరీ సొత్తు రికవరీ

**నిర్మల్ ఆగస్టు 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లాలో దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల ఆటకు నిర్మల్ పోలీసులు చెక్ పెట్టారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టైగర్స్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక దర్యాప్తుతో ఐదుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరికి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 25 దొంగతనాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 16 కేసులకు సంబంధించిన చోరీ సొత్తును రికవరీ చేశారు. నిందితులను రాజశేఖర్, రాజేశ్వర్, శ్రీకాంత్, రామ్‌చరణ్, క్రాంతిగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి 3 ద్విచక్ర వాహనాలు, 7.5 గ్రాముల బంగారం 300 గ్రాముల వెండి, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో టైగర్స్ టాస్క్‌ఫోర్స్ బృందం భైంసా ఏఎస్పీ, నిర్మల్ డీఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టింది. చోరీ జరిగిన ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషించి కేసులను ఛేదించింది. నిర్మల్ టౌన్ పరిధిలోని మహాదేవ్‌పురం, శాస్త్రినగర్, దివ్యనగర్, ప్రియదర్శిని నగర్, ఏఎన్ రెడ్డి కాలనీ, మహాలక్ష్మివాడ, గల్లాపేట్ రోడ్, బంగల్‌పేట్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఇంటి దొంగతనాలు, కాపర్ వైర్ చోరీలు, ఆలయ చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. శాస్త్రినగర్ హనుమాన్ ఆలయంలో రెండు వెండి కిరీటాలు, ఒక కవచం చోరీ కేసును కూడా దర్యాప్తు ద్వారా ఛేదించారు. నిర్మల్ రూరల్ పరిధిలో తల్వేద ఎక్స్‌రోడ్ వద్ద ఇంటి దొంగతనానికి యత్నించిన కేసుతో పాటు కౌట్ల-కె గ్రామంలోని రామాలయంలో జరిగిన వెండి ఆభరణాలు, ఇతర వస్తువుల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ చోరీ కేసులోనూ నిందితుల ప్రమేయాన్ని గుర్తించారు. సారంగాపూర్ మండలం వంజర్ మహాలక్ష్మి ఆలయంలో వెండి చోరీ, ఆలూర్ శివాలయంలో వెండి చోరీ కేసులను కూడా పోలీసులు ఛేదించారు. లోకేశ్వరం మండలం కిష్టాపూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వెండి నాగుపాము ఆభరణం చోరీ, లక్ష్మణచాంద మండలం వాడ్యాల్ హనుమాన్ ఆలయంలో వెండి ఆభరణాల చోరీ కేసుల్లోనూ నిందితుల ప్రమేయాన్ని గుర్తించారు. తానూర్ మండలంలోని పోచమ్మ ఆలయంలో చోరీకి యత్నించిన కేసును సైతం దర్యాప్తు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, ఏలూరు 3 టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక ఆలయంలో జరిగిన చోరీ కేసుల్లోనూ నిందితుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. టైగర్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిన అనంతరం గత పది రోజుల్లో నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్ పరిధిలో దొంగతనాలకు సంబంధించిన పలు కేసులను పోలీసులు వేగంగా ఛేదించారు. కాపర్ వైర్ చోరీ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బర్కత్‌పురా హౌస్ బ్రేకింగ్ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి బంగారు, వెండి




ఆభరణాలను రికవరీ చేశారు. షట్టర్ లిఫ్టింగ్ కేసులో 15 కిలోల కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నర్సరీ శాతినగర్‌లో జరిగిన మొబైల్ ఫోన్ చోరీ కేసును 24 గంటల్లో ఛేదించి నిందితుడిని గుర్తించారు. పల్సర్ బైక్ చోరీ కేసులోనూ నిందితుడిని గుర్తించి బైక్‌ను రికవరీ చేశారు. కేసుల ఛేదనలో కృషి చేసిన భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు లింబాద్రి, గణేష్, శ్రీకాంత్, ఎస్.కె. గఫార్, హెడ్ కానిస్టేబుల్ జగన్‌సింగ్, పీసీలు తిరుపతి, సతీష్‌లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. వరుసగా జరిగిన దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులను ఛేదించడంలో పోలీసు బృందాలు సమన్వయంతో పనిచేశాయని ఎస్పీ పేర్కొన్నారు. దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు....

# సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



**త్రిపురారం: ఆగస్టు 17 మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో)**

త్రిపురారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రధాన రహదారిపై వీధిలైట్లు సరిగా లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తాగునీటి సమస్యతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే గ్రామానికి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# త్రిపురారంలో వీధిదీపాల సమస్యపై ప్రజావాణిలో బీజేపీ వినతి



**మీడియా టుడే ఆగస్టు 17 త్రిపురారం**
**( నల్లగొండ జిల్లా బ్యూరో )**

త్రిపురారం మండల కేంద్రంలో వీధిదీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. త్రిపురారం మండలంలో తొలిసారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రెమండల రమేష్ ఆధ్వర్యంలో, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. గత నెల రోజులుగా త్రిపురారం మండల కేంద్రంలోని మిర్యాలగూడ--నాగార్జునసాగర్ హైవే రహదారిపై ఉన్న విద్యుత్ దీపాలు వెలగడం లేదని వారు తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత మండల కేంద్రం మొత్తం చీకటిలోకి వెళ్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్లను సంప్రదించగా, రోడ్డు కాంట్రాక్టు పరిధిలో వీధిదీపాల నిర్వహణ గడువు పూర్తయిందని, అనంతరం వాటి నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీకి బదిలీ అవుతుందని తెలిపినట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సమస్యను పలుమార్లు గ్రామసభలో ప్రస్తావించినప్పటికీ, వీధిదీపాలకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక లేఖ అందలేదని, విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నందున వాటిని గ్రామపంచాయతీ భరించడం సాధ్యం కాదని అధికారులు సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కూడా విన్నవించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు త్రిపురారంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో హీణా కు వినతిపత్రం అందజేసినట్లు మెరుగు మహేష్ తెలిపారు. వీధిదీపాలు వెలగకపోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, రాత్రివేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకముందే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ--త్రిపురారం తరపున అధికారులను కోరారు

# త్రిపురారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి



**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో ) త్రిపురారం ఆగస్టు 17**

త్రిపురారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# బంజారా సంస్కృతికి ప్రతీకసీతల పండుగ



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 17):**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం, అంకిరోనిపల్లి గ్రామంలో బంజారా సోదర, సోదరీమణులు సంప్రదాయబద్ధంగా సీతల పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సీతల పండుగ మనకు ఒక గొప్ప విషయాన్ని గుర్తుచేస్తుందని, "జాతి ఎంత ఆధునికంగా ఎదిగినా తన మూలాలను, తన సంస్కృతిని, తన సంప్రదాయాలను ఎప్పటికీ మరిచి పోకూడదని."బంజారా సంస్కృతి కేవలం గతానికి సంబంధించినది కాదు. అది మన పూర్వీకులు మనకు అందించిన జీవన జ్ఞానం, మన ప్రత్యేక గుర్తింపు, మన అస్తిత్వం, మన సంస్కృతి సంపద. ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి బంజారా బిడ్డ బాధ్యత బంజారా లు పిలుపునిచ్చారుఅంకిరోనిపల్లి గ్రామంలో బినిర్వహించిన సీతల పండుగలో సంప్రదాయ ఆచారాలు, ఆత్మీయత, ఐక్యత, ఆనందం వెల్లివిరిశాయని. తరతరాలుగా వస్తున్న బంజారా సంప్రదాయాలను గౌరవిస్తూ పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు కలిసి పండుగలో పాల్గొనడం మన జాతి ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. సీతల పండుగ మన బంజారా జాతి ఐక్యతకు ప్రతీకని, మన సంస్కృతి వైభవానికి అద్దం అని, మన పూర్వీకుల వారసత్వానికి గుర్తని, మన అస్తిత్వానికి గర్వకారణం అని, మన సంస్కృతిని కాపాడుకుందామనిమన సంప్రదాయాలను భావితరాలకు అందిద్దాం పడుతుందని, మన బంజారా అస్తిత్వాన్ని గర్వంగా చాటుదామన్నారు.

# అచ్చంపేటలో ఘనంగా పోతురాజు పునఃప్రతిష్ఠ కార్యక్రమం.



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 17):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో పోతురాజు విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పోతురాజు విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రాధాన్యతపై నిర్వాహకులతో గారు మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోచమ్మ దేవాలయ ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, పట్టణ పుర ప్రముఖులు , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్ విద్యార్థులకు ఇస్తున్న దానం కాదు

**-ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాలను ముట్టడించిన పి డి యస్ యూ నాయకులు.**

**-కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తుంది.--కాంపాటి పృథ్వీ పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా నేటికీ ప్రజా పాలన అంటూ ఉదరగొట్టడమే తప్ప విద్యార్థులకు ఇచ్చే రియంబర్స్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాల ముందు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమాన్ని పోలీసులు విచ్ఛిన్నం చేసి నిరసన చేపట్టిన విద్యార్థి సంఘ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రుల క్యాంపు కార్యాలయం ముందు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. విద్యార్థులు మా స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ మాకు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. స్కాలర్షిప్స్ ఉద్యమానికి నాయకత్వం వహించిన పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ తో పాటు మరి కొంతమంది విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్కాలర్షిప్స్ అంటే పాలక ప్రభుత్వాలు కేవలం ఒక సంక్షేమ పథకంలా చూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నరు తప్ప అదొక సామాజిక సమస్యగా, సామాజిక బాధ్యతగా చూడడం లేదని అన్నారు. పాలక ప్రభుత్వాలు రేయంబర్స్మెంట్ విషయంలో ఆలస్యం చేయడం కారణంగా విద్యార్థులు పరీక్ష ఫీజులు, పుస్తకాల ఫీజులు,ప్రయాణ కర్చులు,హాస్టల్ ఫీజులు, ల్యాబ్ ఇతర సౌకర్యాల ఖర్చులు కట్టలేని పరిస్థితి ఏర్పడే ఒత్తిడి గురై ఇంజనీరింగ్,మెడికల్, ఫార్మసీ,డిగ్రీ,ఇంటర్ విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతూ పై చదువులకు వెళ్లలేక పోతున్నారని అన్నారు. విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్షిప్స్ వేయడంలో ఆలస్యం కారణంగా పేద విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా ప్రభుత్వ విధానం ఉందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం మూలంగా విద్యాసంస్థలు రోడ్డెక్కి బందులు పాటించినా, విద్యార్థులు మంత్రుల ఇండ్లు ముట్టడించిన ప్రభుత్వాలు తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి కోర్టులు సైతం చొరవ చేసుకొని విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వాల్సిందే అని ఆదేశాలు జారీ చేసిన ఏమాత్రం సోయి లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేఖాతరు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థులకు ఆర్థిక సహకారంగా ఉన్న రియంబర్స్మెంట్ ను కొనసాగిస్తూ పెండింగ్ లో ఉన్న 10వేల కోట్లను తక్షణమే విద్యార్థులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం, పి డి యస్ యూ ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ల నాయకులు సురేష్, హరిచంద్ర ప్రసాద్, రఘు, రామ్ చరణ్, మురళి నాయకులు మనోజ్, సుశాంత్, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యం వద్దు

**కలెక్టర్ అంకిత్ - మండల స్థాయిలోనూ ప్రజావాణి**

**- సమీప ఎంపీడీవో కార్యాలయంలో వినతులు సమర్పించాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 17(మీడియా టుడే):**
ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్వో పద్మావతితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, ఇతర సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలని సూచించారు. ప్రతి వినతిపై పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

**మండలాల్లోనూ ప్రజావాణి..**
జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా తమ సమీప మండల కేంద్రంలోనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు

**బాధితులకు సత్వర న్యాయం అందించాలి -ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలి**




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17:**
ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర సమస్యలపై ఫిర్యాదులను సమర్పించారు.ఈ సందర్భంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన అదనపు ఎస్పీ.. ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, ప్రతి వినతిదారుడికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.

**ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలం**
ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యాలని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని అదనపు ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, అర్హత మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గిరిజన దర్బార్ అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**ఐటీడీఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు17(మీడియా టుడే)**
గిరిజన దర్బార్‌లో గిరిజనులు సమర్పించే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.వివిధ ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి రాహుల్, ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్‌తో కలిసి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా గిరిజనులు భూ సమస్యలు, పోడు పట్టాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను పీవో దృష్టికి తీసుకువచ్చారు.రాహుల్ మాట్లాడుతూ గిరిజన దర్బార్ ద్వారా గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖకు వెంటనే పంపించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.గిరిజనుల విశ్వాసాన్ని నిలబెట్టేలా ఐటీడీఏలోని ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.దరఖాస్తులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని గిరిజనులకు సూచించారు.కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, ఏపీవో పవర్ వేణు, ఎల్‌టీఆర్ డీటీ మనిధర్, ఏవో సున్నం రాంబాబు, మిషన్ భగీరథ ఏఈఈ వసుంధర, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీశైలం మార్గంలో చిరుత కూన మృతి

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17):**



నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు శ్రీశైలం-ప్రధాన రహదారి రోడ్డు ప్రమాదంలో చిరుత కూన మృతి చెందింది. ఆదివారం సాయంత్రం మన్ననూరు రేంజ్ గుండం ఈ బిట్ కంపార్ట్మెంట్ నంబర్ 331 వద్ద గస్తీ సిబ్బంది చిరుత కూన మృతదేహాన్ని గుర్తించారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు గురువయ్య గీత సిబ్బందితో కలిసి దాన్ని స్వాధీనం చేసుకొని ఎన్ టి సి ఎ ఎస్ఓపి ప్రకారం భద్రపరిచారు సోమవారం పోస్టుమార్టం నిర్వహించనున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదంలో చిరుత పిల్లా మృతి చెందడం పై అటవీ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుర్తించే మెగా వ్యవస్థ ఉన్న అటవీ ప్రాంతంలో చిరుత పిల్ల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యమా..? లేక వాహనాల అతివేగం అని వారు ప్రశ్నిస్తున్నారు. వన్యప్రాణుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# మల్లన్న మాటిస్తే- అజన్న ఆచరించాడు పేదోనికి అండగా టీఆర్పీ.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17):**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఎద్మతాపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య తన బిడ్డ అంగవైకల్యంతో తీన్మార్ మల్లన్న ఆఫీస్ కి వెళ్లిన నిరుపేద కుటుంబానికి అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బీసం ఆంజనేయులు తాడూరు అధ్యక్షులు లక్ష్మణ్, ,గోరుట్ల సతీష్ శైలజ నిరంజన్ యాదగిరి మరియు రాజాధికార పార్టీ నాయకులు స్పందించి చెన్నయ్య ఉంటున్న గుడిసె నీ పరిశీలించగా చాలా దీనస్థితిలో ఉండడం చూసిన తెలంగాణ రాజాధికార పార్టీ నాయకులు స్పందిస్తూ పాత గుడిసే నీ పూర్తిగా తొలగించి కొత్తగా గుడేసే నిర్మించడానికి సిద్ధమైనప్పుడు ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా ఇంచార్జి మదన్ మోహన్ చారి 5000/-ఆర్థిక సహాయం తో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బీసం ఆంజనేయులు 15000/- ఆర్థిక సహాయం తో సామాగ్రిని కొనుగోలు చేసి జిల్లా టీఆర్పీ నాయకులు స్వయంగా చెన్నయ్య కు నివాసం ఉండుటకు కొత్తగా గుడిసెను నిర్మించారు.ఈ విషయంను యత్మతపూర్ గ్రామ ప్రజల తీన్మార్ మల్లన్నకు మరియు టీఆర్పీ నాగర్ కర్నూల్ జిల్లా టీమ్ కు ధన్యవాదములు తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచార ఇవ్వాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 17**
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు వచ్చాయి.ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 5 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేడం శ్రావ్య, రంజిత్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి హుజూర్ నగర్ పర్యటన

**సూర్యాపేట / హుజూర్ నగర్ మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 17.**




ఉదయం 8 గంటలకు మేళ్లచెరువు లో శ్రీ స్వయంభూ శంభూ లింగేశ్వర స్వామి దర్శనం హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18/08/2026 నాడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'యూత్ డిక్లరేషన్ పై యుద్ధం' (హాల్ మీటింగ్) ఉదయం 11:00 గంటలకువేదిక:- శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్, మేళ్లచెరువు రోడ్, హుజూర్ నగర్. ప్రభుత్వ పాఠశాల సందర్శన. విద్యార్థుల సమస్యలు, వసతులు, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ పరంగా అందుతున్న సౌకర్యాలను పరిశీలించడంతో పాటు అధ్యాపకులతో ముఖా-ముఖి, మాటా-మంతీ. మధ్యాన్నం 2:00 గంటలకు గురుకుల పాఠశాల సందర్శన విద్యార్థుల సమస్యలు, వసతులు, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ పరంగా అందుతున్న సౌకర్యాలను పరిశీలించడంతో పాటు అధ్యాపకులతో ముఖా-ముఖి, మాటా-మంతీ సమయం మధ్యాన్నం 3:00 గంటలకు కావున, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, పిల్లుట్ల రఘు స్థానిక మిగతా బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ నాయకులు, పరిధిలోని నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాలను జయప్రదం చేయగలరని మనవి.

## రాష్ట్ర స్థాయి క్యారమ్ పోటీల్లో భైంసా సరస్వతీ శిశు మందిర్ విద్యార్థినుల సత్తా

**భైంసా ఆగస్టు 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**




మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి వివిధ పోటీల్లో భైంసా కిసాన్ గల్లీలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. కిశోర వర్గ బాలికల విభాగంలో నిర్వహించిన క్యారమ్ పోటీల్లో చి. వడ్నం వైష్ణవి, శ్రీరాముల శివాని, బి. శ్రీవల్లి, ఈ. విజయలక్ష్మి సభ్యులుగా ఉన్న బృందం పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి విజయం సాధించింది.రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రబంధ కారిణి, ప్రధానాచార్యులు, ఆచార్యులు అభినందించారు. విద్యార్థినులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని పాఠశాలకు, భైంసా పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ 2026 విడుదల సమాచారం

**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: 17.**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (జజూా) ఈరోజు (ఆగస్టు 17, 2026) డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు.విడుదల సమయం: ఈరోజు సాయంత్రం 4:30 గంటల నుంచి 6:00 గంటల మధ్య (అధికారిక విలేకరుల సమావేశం అనంతరం).ఎక్కడ చెక్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలి:

రాష్ట్ర పోర్టల్: ceotelangana.nic.in జాతీయ పోర్టల్: eci.gov.in మొబైల్ యాప్: Voter Helpline App (Google Play Store మరియు Apple App Storeలో అందుబాటులో ఉంది)గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన సవరణ తేదీలు:క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల గడువు: ఆగస్టు 17 -- సెప్టెంబర్ 16, 2026 తుది ఓటర్ జాబితా ప్రచురణ: అక్టోబర్ 19, 2026గమనిక: 73 లక్షలకు పైగా ాూణణ (గైర్హాజరు/ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినవారు/మరణించినవారు/డూప్లికేట్ ఓటర్లు) పేర్లు తొలగించబడ్డాయి. అలాగే, 93.7 లక్షల మంది ఓటర్లకు సంబంధించిన అనామలీలపై నోటీసులు జారీ చేయనున్నారు. ఈరోజు సాయంత్రం జాబితా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన వెంటనే మీ పేరు ఉందో లేదో తప్పనిసరిగా చెక్ చేసుకోండి.లంగాణ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ 2026 విడుదల సమాచారంతెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (జజూా) ఈరోజు (ఆగస్టు 17, 2026) డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు.విడుదల సమయం: ఈరోజు సాయంత్రం 4:30 గంటల నుంచి 6:00 గంటల మధ్య (అధికారిక విలేకరుల సమావేశం అనంతరం).ఎక్కడ చెక్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలి: రాష్ట్ర పోర్టల్: ceotelangana.nic.in జాతీయ పోర్టల్: eci.gov.in మొబైల్ యాప్: Voter Helpline App (Google Play Store eT]jáTT Apple App Storeలో అందుబాటులో ఉంది)ముఖ్యమైన తేదీలు:లి క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల గడువు: ఆగస్టు 17 -- సెప్టెంబర్ 16, 2026లి తుది ఓటర్ జాబితా ప్రచురణ: అక్టోబర్ 19, 2026గమనిక: 73 లక్షలకు పైగా ాూణణ (గైర్హాజరు/ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినవారు/మరణించినవారు/డూప్లికేట్ ఓటర్లు) పేర్లు తొలగించబడ్డాయి. అలాగే, 93.7 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నారు. ఈరోజు సాయంత్రం జాబితా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన తర్వాత మీ పేరు తప్పనిసరిగా చెక్ చేసుకోండి.0

## ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు : ఏ ఈ ఓ సాయి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు: 17**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుపెల్లి గ్రామంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులతో కలిసి ఏఈఓ సాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ, వాతావరణ శాఖ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఎల్ నినో ప్రభావంతో ఈ వానకాలం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని, భూగర్భ జలాలు అడుగంటుపోయే ప్రమాదం ఉందని తద్వారా రైతులందరూ సామూహికంగా నేటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను పండించాలని సూచించడం జరిగింది. ఒక ఎకరా వరి పండించే నీటితో 3-4 ఎకరాల వరకు ఆరుతడి పంటలను పండించవచ్చని తద్వారా స్థిర ఆదాయం పొందవచ్చు అని వివరించారు.ముఖ్యంగా అధిక నీటితో పండే వరి సాగునీ తగ్గించి ప్రత్యామ్నయ పంటలయిన పెసర, మినుము, నువ్వులు, కుసుమ, రాగి, జొన్న, సజ్జ వంటి తక్కువ కాలంలో తొందరగా చేతికొచ్చే ఆరుతడి పంటలను తక్కువ నీటితో పండించుకోవచ్చనీ వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని, కూరగాయల సాగు కి ప్రభుత్వం సబ్సిడీలో డ్రిప్ సౌకర్యం కల్పిస్తున్నందున రైతులు కూరగాయల సాగు చేయాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## నాగిగిద్ద జడ్పీ ఉన్నత పాఠశాలకు రెగ్యులర్ హెచ్‌ఎంను వెంటనే నియమించాలి

### కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి




**నాగిగిద్ద:** నాగిగిద్ద జడ్పీ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న రెగ్యులర్ హెచ్‌ఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎంపీడీఓను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ.. రెగ్యులర్ హెచ్‌ఎం లేకపోవడంతో పాఠశాల పరిపాలన తీవ్రంగా ప్రభావితమవుతోందని తెలిపారు. పాఠశాలలో కీలక నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని, ఉపాధ్యాయులపై అదనపు పనిభారం పడుతోందని అన్నారు. దైనందిన నిర్వహణలో సమన్వయం లోపించడం వల్ల విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలలో మౌలిక సమస్యలు పెరుగుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని తెలిపారు. హెచ్‌ఎం లేకపోవడంతో పాఠశాల పర్యవేక్షణలో లోపాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలపై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటీవల ప్రారంభమైన నూతన ఎస్సీ హాస్టల్‌లో సుమారు 80 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి సరైన పర్యవేక్షణ, నిర్వహణ మరియు అవసరమైన సౌకర్యాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ అవసరమని గణపతి తెలిపారు. హాస్టల్ నిర్వహణలో సమన్వయం లోపించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలంటే పాఠశాలల్లో ఖాళీగా ఉన్న కీలక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన అన్నారు. నాగిగిద్ద జడ్పీ ఉన్నత పాఠశాలకు రెగ్యులర్ హెచ్‌ఎంను వెంటనే నియమించి, పాఠశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాగిగిద్ద పాఠశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, రెగ్యులర్ హెచ్‌ఎం నియామకంతో పాటు పాఠశాల, ఎస్సీ హాస్టల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి వార్డ్ మెంబర్ తుకారం సంతోష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో సిపిఎం పార్టీ వినతి పత్రం అందజేత

### మండల ప్రజా సమస్యలు పరిష్కరించాలి సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 17**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో ఎమ్మార్వోలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం భువనగిరికి వెళ్లే బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని మరిన్ని ప్రమాదాలు జరగకుండా తక్షణమే స్పందించాలని యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నూతన పెన్షన్ల మంజూరీలో వికలాంగుల కోసం సదరం సర్టిఫికెట్లు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు అందే పరిస్థితులు లేవని వెంటనే గడువును పొడిగించాలని లేదా ప్రభుత్వం స్థానిక మండలాల్లో ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహించి గడువును దృష్టిలో పెట్టుకొని తాత్కాలిక సర్టిఫికెట్లు అందించాలని కోరారు ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని వెంటనే పెట్టిన దరఖాస్తులకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని ప్రజావాణిని ప్రచార కార్యక్రమంగా ఉపయోగించకుండా లక్ష్యం నెరవేరే కృషిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కల్లూరి రామచందర్,



పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నీట్-పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అంకిత్- 30న సుజాతనగర్‌లో పరీక్ష -- 100 మంది అభ్యర్థులు




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 17(మీడియా టుడే):**

జిల్లాలో ఈ నెల 30న నిర్వహించనున్న నీట్-పీజీ--2026 పరీక్షను ఎలాంటి అవకతవకలు, సాంకేతిక అంతరాయాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి పోలీస్, రెవెన్యూ, వైద్య, విద్యుత్, విద్య, ఎన్ఐసీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నీట్-పీజీ--2026 పరీక్ష సుజాతనగర్‌లోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. జిల్లాలో ఇదే ఏకైక పరీక్షా కేంద్రం కాగా, 100 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

**పటిష్టమైన పోలీసు బందోబస్తు..సెక్షన్ 163 అమలు**

పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల తనిఖీలు, మాల్‌ప్రాక్టీస్ నివారణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆభరణాలు, వాటర్ బాటిళ్లు తదితర అనుమతిలేని వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు.పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇంటర్నెట్, సీసీటీవీ తదితర సాంకేతిక సదుపాయాలను ముందుగానే తనిఖీ చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సెక్షన్ 163 అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను ఆ సమయంలో మూసివేయించాలని సూచించారు.

**తహసీల్దార్ వి. కృష్ణ ప్రసాద్ డ్యూటీ మేజిస్ట్రేట్‌గా...**

సిట్టింగ్ స్క్వాడ్ నిరంతరం పర్యవేక్షిస్తూ మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా చూడాలని తెలిపారు.సుజాతనగర్ తహసీల్దార్ వి. కృష్ణ ప్రసాద్‌ను డ్యూటీ మేజిస్ట్రేట్‌గా నియమించారు. కొత్తగూడెం ఆర్డీఓ మధు పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించనున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ బి. శ్రీకాంత్, అబ్జర్వర్‌గా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు విధులు నిర్వహించనున్నారు.పరీక్ష నిర్వహణలో ప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్వో పద్మావతి, ఆర్డీఓ మధు, డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ, ఆగస్టు 17, మీడియా టుడే:-**

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (259) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి వచ్చిన కొన్నింటి దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయిజిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ కు చెందిన నల్ల సుజాత, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఆర్థిక సహాయం కొరకు మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు. పాలకుర్తి మండలం విస్నూరు గ్రామం దళిత కుటుంబానికి చెందిన కడారి బాబు తన తాత కు చెందిన భూమిని కొంతమంది అగ్రకులాలకు చెందిన వారు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని, మిగిలిన కొంత భూమిని కూడా సాగు చేసుకోనీయకుండా అడ్డుకుంటున్నారని విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని, తన తాతకు చెందిన భూమిని తనకు తిరిగి అప్పగించాలని దరఖాస్తు చేసుకున్నారు.ఇటిక్యాలపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన సుంకె రాములమ్మ, తన పది గుంటల భూమికి సర్వే నిర్ణయించి, హద్దు రాళ్లు పాతించారని, కానీ తన భూమి పక్కన ఉన్న వారు వాటిని తీసేయడం జరిగిందని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. పెద్దమడ్డూర్ గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన గనుపాక సునీత, తాను నిరుపేద కుటుంబానికి చెందినదని, ఈ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు. పాలకుర్తి గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన మామిండ్ల రాణి, తాము పేదవారమని, రేషన్ కార్డులో వచ్చే బియ్యం మాత్రమే తమకు ఆధారమని, కావున రేషన్ కార్డులో తమ పేర్లను యాడ్ చేయగలరని, రేషన్ కార్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించనైనది.మీదికొండ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన గాదెర ఎల్లయ్య, తాము నిరుపేద కుటుంబం అని, రోజూ వారి కూలి పని చేసుకుంటామని, పంట రుణం మాఫీ కాలేదని, ఈ మేరకు పంట రుణం మాఫీ చేయుట కోసం దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చిన కోట్యా నాయక్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వాయిస్**

నా పేరు కడారి బాబు తండ్రి పేరు బిక్షపతి, కులం మాదిగ, గ్రామం విస్నూరు, మండలం పాలకుర్తి, ఈరోజు కలెక్టర్ గారి కార్యాలయంలో మా భూమి విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది. 1979లో మా తాత కడారి మల్లయ్య తండ్రి పేరు బుచ్చయ్య , జొన్నల సోమిరెడ్డి తండ్రి పేరు మల్లయ్య గారు తన స్వంత స్వాధీనం లో పట్టాదారుగా ఉన్న (ఖాతా నెం 498) వ్యవసాయ భూమిని తన కూతురు రమాదేవి వివాహ నిమిత్తం అమ్మకానికి పెట్టగా వారి వద్ద నుండి మూడు ఎకరాల 23 (3-23 ) గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి సాదా బైనామా రాయించుకొని కబ్జాలో ఉంటూ పహానిలలో, రికార్డులలో ఉన్నారు. తర్వాత కాలంలో మా తాత గారు 1993 మరణించారు. మా తాత భూమిని జొన్న వెంకట్ రెడ్డి, జొన్న సోమిరెడ్డి తండ్రి పేరు నర్సిరెడ్డి లు (2-18) రెండు ఎకరాల పద్దెనిమిది గుంటలు భూమిని సర్వే నెంబర్ 62/ఊ గా అక్రమ పట్టా చేయించుకున్నారు. పాలకుర్తి కి చెందిన పన్నీరు సారంగపాణి తండ్రి పేరు కేశవలు (0-7 1/2) ఏడున్నర గుంటలు 62/ఉ గా , పన్నీరు లక్ష్మి భర్త పేరు పన్నీరు సారంగపాణి ( 0-12) పన్నెండు గుంటల భూమి ని 62/ఊఇ గా, జొన్న సోమిరెడ్డి తండ్రి పేరు వీరారెడ్డి (6) ఆరు గుంటల భూమి ని సర్వే నెంబర్ 62/ఊఅ గా అక్రమ పట్టా చేయించుకున్నారు. తరువాత. నేను 2017 వ సంవత్సరంలో జనగామ డిఆర్ ఓ గారికి ఆధారాలతోపిర్యాదు చేయగా 2018 లో పాలకుర్తి తహశీల్దార్ గారు విచారణ చేసి వాంగ్మూలాలు సేకరించి ,(3-23) మూడు ఎకరాల 23 గుంటల భూమిలో వీరు అక్రమంగా పట్టా పొందిన భూమి (3-03 1/2) మూడు ఎకరాల మూడున్నర గుంటల భూమి పోగా రికార్డులలో ఖాళీ గా ఉన్న (0-19 1/2) పంతొమ్మిదిన్నర గుంటల భూమిని రికార్డుల ఆధారంగా 2019 లో సంవత్సరం లో పాలకుర్తి తహశీల్దార్ గారు మా తాత గారి వారసత్వంగా నాకు పట్టా చేశారు. కానీ మా సర్వే నెంబర్ లతో ఎలాంటి సంబంధం లేని సర్వే నెంబర్ 72 కు చెందిన జొన్న పుష్పలత భర్త పేరు జొన్న కృష్ణారెడ్డి, నారెడ్డి స్వాతి, స్వప్న లు నాకు తహశీల్దార్ గారు కెటాయించిన (0-19.1/2) పంతొమ్మిదిన్నర గుంటల భూమిని సాగు చేయనీయకుండా అడ్డుకుని నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు. మాదిగ కులస్తుడని నన్ను అగ్రకులాలవారు బెదిరిస్తున్నారు.ఆధారాలు పరిశీలించి నాకు నా భూమిని ఇప్పించి తగిన న్యాయం చేయగలరని కలెక్టర్ గారి కి మనవి చేసుకున్నాను

## ఆలేరు మున్సిపల్ మడిగ కబ్జాపై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రంగనాయకుల గుడి ముందు ఉన్న 5-5 గల ఇంటి నంబర్‌కు సంబంధించిన మున్సిపల్ మడిగను, ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెగొమ్ముల విద్యాసాగర్ రెడ్డి కబ్జా చేశారని,సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే,గత 60 సంవత్సరాలుగా ఈ మడిగలో నివసిస్తూ/వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఘనగాని ఐలయ్య కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, మున్సిపల్ రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, కబ్జా జరిగినట్లు నిర్ధారణ అయితే మున్సిపల్ ఆస్తిని స్వాధీనం చేసుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 60 ఏళ్లుగా జీవనం సాగించిన కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది.

## ఆత్మకూరు(ఎం)ఎంపిపి కార్యాలయంలో ప్రజావాణి



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నోడల్ అధికారి అయినా ఎంపీడీవోఏం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి ఏఏ ఐదు అప్లికేషన్లు వచ్చినాయి.అందులో 2 రెవెన్యూశాఖకు,1 విజవ్యవసాయ శాఖ కి,1 విద్యుత్ శాఖ కి,1డిఆర్డీఏ శాఖ కు సంబంధించి మొత్తం:5 అప్లికేషన్స్ వచ్చినవి అని మండల ప్రజావాణి నోడల్ అధికారి తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజకీయ వ్యవహారాల కమిటీ(గాూజ) సమావేశం



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని న్యూ వివేర హోటల్‌లో యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కాంగ్రెస్ పార్టీ పిఏసి (ాశీశ్రీఓఱఅఝశ్రీ ాటటఝుఱతీం జశీఎఎఓవవ--రాజకీయ వ్యవహారాల కమిటీ)సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు.మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో పార్టీ సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నాయకులు సూచించారు.

## కొడకండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ప్రజావాణి వినతులతో పరిష్కారం -ఎంపీడీఓ రవీందర్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే ఆగష్టు 17:**
?కొడకండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రవీందర్ , తహశీల్దార్ అనిల్ బాబు సూచించారు, సోమవారం చేపట్టిన ప్రజావాణిలో అర్జీదారుల నుంచి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు,అధికారులు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అధికారులకు బీఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనానికి సంబంధించిన పుస్తకాల వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆలయ అధికారులను సూటిగా ప్రశ్నించారు.ఆలయ అధికారుల వద్ద ఉండాల్సిన దర్శనం సంబంధిత పుస్తకాలు ఆలయ ఎమ్మెల్యే పీఏ కారులో, అలాగే దర్శనాలు చేయించే వ్యక్తులకు సంబంధించిన బైకుల్లో ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వెంటనే ఆ పుస్తకాలను ఆలయ అధికారులు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. పుస్తకాలను వెంటనే ఆలయ అధికారుల ఆధీనంలోకి తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ వ్యవహారంపై ఆలయ అధికారులు స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు చెందిన పిఆర్వోలు అవినీతికి పాల్పడుతూ దేవస్థానం ఆదాయానికి గండి పెడుతున్నారని విమర్శించారు. ప్రోటోకాల్ దర్శనాలు చేయించే ఎమ్మెల్యేకి సంబంధించిన పి ఆర్ ఓ లు రోజుకు 50 వేలకు పైగానే సంపాదిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు షాడో ఎమ్మెల్యేగా ఓ వ్యక్తి ఉంటూ ఈ పిఆర్వోల దండ నిర్వహిస్తున్నారని తెలిపారు. యాదగిరి దేవస్థానం పాలకమండలి ఆదేశాలను అమలు చేస్తున్న ఓ ప్రోటోకాల్ ఉద్యోగిని కాంగ్రెస్ పార్టీ పిఆర్వో చెప్తే వినడం లేదంటూ అన్న ప్రసాద విభాగానికి ఆకస్మతుగా బదిలీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రోటోకాల్ వీఆర్వోను టికెట్ కొనుగోలు చేయాలి అని అన్నందుకు ఆ ఉద్యోగిని బదిలీ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ఆలయ ఈవో సంబంధిత ఉద్యోగికి అండగా నిలవాల్సింది పోయి బదిలీ చేయడం ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదగిరి కొండ పైన ఎమ్మెల్యే సంబంధించిన పిఆర్వోలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని ఆరోపించారు. ఇప్పటికైనా వైటిడి పాలకమండలి చైర్మన్ సభ్యులు ఆలయ ఈవో ఎమ్మెల్యేకు సంబంధించిన పిఆర్ఓ పూర్తి స్థాయి విచారణ చేసి ప్రోటోకాల్ ఉద్యోగిపై దుర్భాషలాడిన ఆ షాడో ఎమ్మెల్యేను సంబంధిత పిఆర్ఓ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు గంజి సూర్యనారాయణ, భీమగాని, నరసింహ గౌడ్, కంసాని స్వామి, కొన్యాల నరసింహారెడ్డి, శారాజి రాజేష్ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ చండిక- సోమేశ్వర ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో జక్కె వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ రేపు సాయంత్రం 4 గంటలకు నగరం నడిబొడ్డున సచివాలయం ఎదురుగా జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న కాస్య విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్ పిలుపు నిచ్చారు.గత 25 ఏళ్లుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో కాస్య విగ్రహం ప్రతిష్టిచాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం పాలకులకు గుర్తించి నేటికి పాపన్న విగ్రహం నెలకొల్పటం హర్షనియమని రాబోయే రోజుల్లో కుడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పలు సమస్యలు సాదించుకోవాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ సభలో కుడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గీత వృత్తి దారుల సమస్యలపై స్పందిస్తారనే నమ్మకం ఉందని ఆశభావం వ్యక్తం చేసారు.గత మూడు సంవత్సరాలు గా గీత వృత్తిదారుల ఎక్సగ్రెషియా పెండింగ్ లో ఉందని ఈ సభలో విడుదల చేయాలని అలాగే జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పేరు పెట్టాలని అలాగే 50ఏళ్ళు నిండిన గీత వృత్తి దారులకు పెన్షన్ మంజూరు చేయాలని చెట్టు మీది కెళ్ళి పడ్డ గీత వృత్తి దారులకు సదరం సటిఫికెట్ సులభ తరం చేసి 10వేల ఎక్సగ్రెషియా ను 2లక్షలకు పెంచాలని 5 లక్షలది 6లక్షలు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇచ్చేది 10లక్షలకు పెంచాలని గతంలో చెట్టుమిది కెళ్లి పడ్డావారికి తక్షణ సహాయం క్రింద 10వేలు చనిపోతే 25వేలు కార్పొరేషన్ ద్వారా ఇచ్చేదని ఆది తిరిగి పునరుద్దరిశీచాలని వీరస్వామి గౌడ్ అన్నారు ఈయొక్క విగ్రహావిష్కరణ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొన్నశీ ప్రభాకర్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాజీ మశీత్రులు ఏమ్మెల్యే లు ఎంపీలు వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నశీ బిక్షపతి గౌడ్, రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్, తది తరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని రాస్తారోకో

**పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లపైన కాంగ్రెస్ కుట్ర.. కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ కు బ్రేక్ ఎందుకు?**

**కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పైన ఉన్న స్టేను ఎత్తివేయాలి**

**పేదింటి ఆడబిడ్డల జీవితాలతో చెలగాటం వద్దు.. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**

**ఎన్నికల హామీల్లో లక్ష రూపాయలు, తులం బంగారం అన్న కాంగ్రెస్... కనీసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని కొనసాగించ లేకపోతుంది**




**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ ఆదేశానుసారం మోత్కూరులో రాస్తారోకో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మహిళ విభాగం జిల్లా నాయకురాలు దబ్బేటి శైలజ, మాజీ వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి మాటాడుతూ కళ్యాణ లక్ష్మి, శాదిముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తి వేసే కుట్ర చేస్తుందని అందులో భాగమే హైకోర్టు స్టే అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్టే ఎత్తి వేయించాలని ఆ పథకాలను నిర్విరామంగా కొనసాగించాలని అన్నారు. లేని యెడల బిఆర్ఎస్ మహిళలు తిరుగుబాటుకు సిద్ధం అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాదయాత్ర చేస్తున్న తరుణంలో ఆడపిల్లలను కన్నటువంటి తల్లులు పడుతున్న వేదన చూసిచలించి అధికారంలోకి రాగానే ఆడపిల్ల పెళ్ళికి సహాయం చేసి ఆదుకోవాలనే సంకల్పంతో ప్రవేశ పెట్టడం జరిగింది.కావున కళ్యాణ లక్ష్మి, శాదిముబారక్ పథకాలను తప్పనిసరిగా కొనసాగించాలని ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మెన్ కొనతం యాకుబ్ రెడ్డి , కౌన్సిలర్ కొండ శోభ,బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు మల్లం అనిత,పట్టణ అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి, మంచె పద్మ, జానమ్మ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,జిల్లా నాయకులు మర్రి అనిల్,కొండ సోమల్లు, మంచె గోవర్ధన్, డీవిఎంసీ జిల్లా సభ్యులు దాసరి తిరుమలేశ్,పానుగుల్ల విష్ణుమూర్తి,బుషిపాక గణేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, సామ పద్మారెడ్డి,చేతరాశి వెంకన్న,ఎలాగందుల అమరేందర్, అన్నం పాలదాసు, విద్యాసాగర్, మొరిగాల వెంకన్న,మొరిగాల శ్రీను, జంగ సతీష్,చుక్క అశోక్,బందెల శ్రీను, కన్నెబోయిన లింగం,తాటి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# దట్టమవుతున్న అజ్ఞానపు చీకట్లు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 17:రామన్నపేట ప్రతినిధి**
దారినపోయే దానయ్యలెవరో వచ్చి పడికట్టు పదాలతో నాలుగు మాయమాటలు చెప్పగానే మైమర్చిపోయే వారికి మన దేశంలో కోదవలేదు.తమ మంత్ర శక్తులతో అద్భుతాలు సృష్టిస్తామని,నిధులు నిక్షేపాలను వెలికి తీస్తామని రోగాలన్నీ తగ్గించేస్తామని అరచేతిలోస్వర్గం చూపించగానే లక్షల రూపాయలు వారి చేతిలో పోసి నిండా మునిగిపోయే వారికి లెక్కలేదు.ఇక చేతబడి,బాణామతి పేరిట సాటి మనుషులను కొట్టి చంపుతున్న ఉన్మాద మూకల ఉదాంతాలు తరచూ వార్తలు ఎక్కుతున్నాయి. స్వాతంత్రం వచ్చినప్పటితో పోలిస్తే దేశంలో అక్షరాస్యత గణనీయంగా పెరిగింది.మనిషి నేడు అంతరిక్షాన్ని, మహాసాగరాలను మధిస్తున్నాడు.5జీ యుగంలో సంచారమంతా ఎప్పటికప్పుడు అరచేతిలోకి వచ్చి చేరుతుంది.సమాజం ఇంతగా ఆధునికమవుతున్నా, ఇంకా చీకటి యుగంలోనే ఉండిపోతున్న కొందరి మెదళ్లలో మూఢనమ్మకాలు అలాగే తిష్ట వేసుకొని కూర్చున్నాయి.మన వైజ్ఞానిక పురోగతినే అవి పరిహాసాల పాల్జేస్తున్నాయి. చేతబడులతో ఎవరు ఎవరి జీవితాలను నాశనం చేయలేరని వేమన కొన్ని శతాబ్దాల క్రితమే స్పష్టం చేశారు. క్షుద్ర శక్తులనేవి లేవనే లేవని తేల్చి చెప్పాడు. అయినా దయ్యాలు, భూతాలు,దుష్టశక్తుల భయాలు సమాజాన్ని నేటికీ పట్టిపీడిస్తూనే ఉన్నాయి. మెదడు ఎంతగా పుచ్చిపోతే మనుషులు ఇంతటి హేయ అకృత్యాలకు పాల్పడతారు? నాగరికమైనది అనుకునే మన సమాజంలో అజ్ఞానం ఎంతగా ముసలి పుడుతుందో సమాజంలో జరుగుతున్న సంఘటనలే కళ్లకు కడుతుంటాయి. ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా పరిశీలించే ధోరణిని ప్రజలంతా అలవర్చుకోవాలని భారత రాజ్యాంగం ఆశిస్తోంది.అలాంటి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడంలో విద్యావ్యవస్థ వైఫల్యం, ప్రభుత్వాల ఉదాసీనత కలగలిసి జనాన్ని మూడవిశ్వాసాల ఊబిలోకి నెట్టేస్తున్నాయి. చందమామపై అవసాల గురించి ఆలోచిస్తున్న ఈ రోజుల్లో మనుషుల ఆలోచనలు ఇంతగా బూజు పట్టిపోతున్నాయి అంటే తప్పు ఎక్కడ దొరుకుతుంది? సమాజాన్ని సరైన దిశలో నడిపించాల్సిన ప్రభుత్వాలు ఎందుకు దీనిపై నోరు మెదపట్లేదు? పిల్లి, బల్లి శకునాలు, ఏ రంగు దుస్తులు ధరిస్తే ఏం జరుగుతుంది? పర్సులో ఏం పెట్టుకుంటే అదృష్టం వరిస్తుంది? ఏ వారం ఏ పనులు చేయకూడదు? అంటూ సామాజిక మాధ్యమాల్లో వెల్లు వెత్తుతున్న పైత్యానికైతే అంతూపొంతూ ఉండట్లేదు.బాగా చదువు కున్నవారు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు కూడా వాటిని తేలిగ్గా విశ్వసిస్తుండటమే తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అంధవిశ్వాసాల వల్ల సమాజంలో ఆర్థిక మోసాలు,అనారోగ్య సమస్యలు పెరుగుతాయి. ప్రాణాలకు భద్రత ఉండదు. నిజమైన వికసిత భారతాన్ని ఆవిష్కరించుకోవాలంటే-దేశ పురోగమనానికి ప్రధాన అవరోధాలైన మూఢ నమ్మకాలను వదిలించుకోవాలి. వాటి వల్ల తలెత్తే దుష్పరిణామాలపై పాఠశాల దశ నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించాలి.జనం సొంతంగా ఆలోచించడం మొదలుపెడితే నాయకులు విజ్ఞానవంతమైన మంచి పనులు చేయడానికి ముందుకు వస్తారు... జనం ఆలోచించాలి... కష్టార్జితాన్ని వృధాగా ఖర్చు చేయొద్దు...

# నాగుల పంచమి సందర్భంగా శివాలయంలో భక్తుల సందడి



**సూర్యాపేట, ఆగస్టు 17 (మీడియా టుడే):**
చివ్వెంల మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత జ్ఞాన లింగేశ్వర శివాలయంలో సోమవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.తెల్లవారుజామున నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ముఖ్యంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని నాగదేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని పుట్ట వద్ద పాలు పోసి, పసుపు, కుంకుమ చల్లి నాగదేవతలను పూజించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం భక్తులు ఆలయంలోని శ్రీ జ్ఞాన లింగేశ్వర స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. శివలింగానికి పాలు, పెరుగు, తేనె తదితరాలతో అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భవానీ మాతకు కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మానసదేవి అమ్మవారికి కూడా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ద్వారకుంట వద్ద భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ, ఆగస్టు 17 (మీడియా టుడే)-:**



ద్వారకుంట సమీపంలోని 65వ నంబర్ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ది తెలంగాణ ఎగ్జిట్ ఫిల్లింగ్ స్టేషన్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులకు, ప్రయాణికులకు ఈ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా నాణ్యమైన ఇంధనం, సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ స్టేట్ హెడ్ టోనేష్ కె చతుర్వేది, టెరిటోరియల్ మేనేజర్ సుధీర్ కనల, సేల్స్ ఆఫీసర్ గుడిసె తేజ్‌దీప్ రెడ్డి, ఇంజనీరింగ్ ఆఫీసర్ ఆదిత్య యాదవ్, డీలర్ లాం రాజీవ్, మున్సిపల్ చైర్మన్ ఎర్నెని కుసుమ,వెంకటరత్నం బాబు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, సర్పంచ్ పాలకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: ఆగస్టు 17**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 అర్జీలను అధికారులకు సమర్పించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, భూసంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి పౌర సమస్యలు, ఆసరా పింఛన్లు మరియు ఇతర సంక్షేమ పథకాల పై దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని శాఖల జిల్లా అధికారులు (డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్), కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణాన్ని తక్షణం స్వాధీనం చేసుకోవాలి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

**మందమర్రి, ఆగస్టు 17,మీడియాటుడే.**



మందమర్రి మున్సిపాలిటీ పట్టణ శివారులోని సర్వే నెంబర్ 347/2 లో గల 3 ఎకరాల 20 గుంటల భూమిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫామ్ హౌస్ నిర్మాణం జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ భూమి 1/70 చట్టం పరిధిలోని అసైన్డ్ భూమి కావడంతో చట్టాన్ని ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని మందమర్రి పట్టణ పేదలకు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాలని కోరారు.ఈ మేరకు సోమవారం మందమర్రి మండల ప్రజావాణిలో నోడల్ అధికారి న్ . రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

### ర్యాలీగా వెళ్లి ప్రజావాణిలో వినతి పత్రం అందజేత



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 17**
కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాధిముబారక్,రైతు బీమా పథకాలను ఎగ్గొట్టేందుకు కుట్రలు చేస్తుండటంతో అందుకు నిరసనగా పానుగల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసిల్దార్ కార్తీక్ రావుకు, ఎంపీడీవో గోవిందరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

**ర్యాలీగా వెళ్లి ప్రజావాణిలో వినతి పత్రం అందజేత**
కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాధిముబారక్,రైతు బీమా పథకాలను ఎగ్గొట్టేందుకు కుట్రలు చేస్తుండటంతో అందుకు నిరసనగా పానుగల్ మండ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసిల్దార్ కార్తీక్ రావుకు, ఎంపీడీవో గోవిందరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జ్యోతినందన్ రెడ్డి,వెంకటయ్య నాయుడు,భాస్కర్ రెడ్డి,తిలకేశ్ గౌడ్,రాజేష్ రెడ్డి,బాలవర్ధన్ రెడ్డి,దశరథ్ నాయుడు,వివిధ గ్రామాల సర్పంచులు రోద్ద కృష్ణ,పార్వతీ సురేష్, ప్రవీణ్,కోట్ల రాముడు,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల,గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.పార్టీనాయకులు జ్యోతినందన్ రెడ్డి, వెంకటయ్య నాయుడు,భాస్కర్ రెడ్డి,తిలకేశ్ గౌడ్,రాజేష్ రెడ్డి,బాలవర్ధన్ రెడ్డి,దశరథ్ నాయుడు,వివిధ గ్రామాల సర్పంచులు రోద్ద కృష్ణ,పార్వతీ సురేష్, ప్రవీణ్,కోట్ల రాముడు,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల,గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గేను అవమానించిన బీజేపీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 17**
వనపర్తి: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను అవమానించిన ఘటనపై బీజేపీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఖర్గేను అవమానించిన ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పిలుపుతో సోమవారం వనపర్తి అంబేద్కర్ చౌక్‌లో సత్యాగ్రహం నిర్వహించారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బీజేపీ ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న మల్లికార్జున ఖర్గేను అవమాని ంచడం యావత్ దళిత సమా జాన్ని అవమానించడమేనని అన్నారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వా మ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న నాయకులను అవమానించడం సరికాదన్నారు .ఖర్గేను అవమానించిన ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని రాజ్‌కుమార్ తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకత్వం మల్లికార్జున ఖర్గేకు బేషరతుగా క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సత్యాగ్రహ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్



సెక్రటరీ కొంకి వెంకటేష్, కొత్తకోట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కౌన్సిలర్ బోహెజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, బి.కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, పెద్దమందడి మండల అధ్యక్షులు వెంకటస్వామి, సుభాష్, స్వామి, రవి, స్వప్న, పాండు సాగర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

### బొల్లం మల్లయ్య యాదవ్ -మాజీ శాసనసభ్యులు, కోదాడ నియోజకవర్గం



**కోదాడ, ఆగస్టు 17 (మీడియా టుడే)-:**
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పేద ఆడబిడ్డలతో కలిసి కలెక్టర్ కలిశారు. ఈ సందర్భంగా పథకం కింద పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయాలని కోరుతూ నిరసనపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేద కుటుంబాలకు అండగా నిలిచింది. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి కాలయాపన లేకుండా ?1,00,116 ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు భరోసా కల్పించింది.అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు పాత ఆర్థిక సహాయానికి అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలుకు నోచుకోకపోగా, గతంలో అందుతున్న ?1,00,116 సహాయం కోసం కూడా అనేక మంది లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.పెళ్లిళ్లు పూర్తయి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలు అప్పులు చేసి వివాహ ఖర్చులు భరించాల్సి వస్తోంది. ప్రభుత్వ సహాయం అందడంలో జరుగుతున్న జాప్యం కారణంగా ఆ కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. పథకానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు నిధులు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కోర్టు వ్యవహారాలను సాకుగా చూపి పేద కుటుంబాలకు అందాల్సిన సంక్షేమ సహాయాన్ని నిలిపివేయడం సమర్థనీయం కాదనే విషయాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు.

**ప్రధాన డిమాండ్లు**
గత రెండున్నర ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల ?1,00,116 బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి లబ్ధిదారురాలికి తులం బంగారం అందించాలి. పెండింగ్ దరఖాస్తుల స్థితి, చెల్లింపుల వివరాలను లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలి. పథకం అమలుకు సంబంధించిన చట్టపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉండాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని రాజకీయాలు, సాంకేతిక కారణాలు, కోర్టు వ్యవహారాల పేరుతో నిలిపివేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గతంలో అందాల్సిన ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పేద ఆడబిడ్డల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన పోరాటం కొనసాగిస్తామని బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట, ఆగస్టు 17 (మీడియా టుడే)**
ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నరసింహ బాధితుల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీని ప్రత్యక్షంగా కలిసి వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి బాధితుడి సమస్యను క్షుణ్ణంగా విని, ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు జారీ చేశారు.ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా, చట్టబద్ధమైన విధానంలో విచారణ చేపట్టి పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు.బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖను సంప్రదించవచ్చని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పీ



నరసింహ పేర్కొన్నారు.

## తెలంగాణ సర్పంచుల సంఘం జెఏసి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా జూకంటి అనిల్ కుమార్ నియామకం

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, ఆగస్టు17:**
బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం రోజు తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ నియమితులయ్యారు.మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సుర్వి యాదయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగయ్య, రామ్ మోహన్ రావు, వివి రావు, శర్బణపురం సర్పంచ్ మొగులగాని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం పునఃప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, ఆగస్టు 17 (మీడియా టుడే)**

మండలం లోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన శివాలయం పునఃప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి, శివాలయం పునఃప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సీనియర్ నాయకులు కుందూరు విద్యాకర్ రెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షుడు పున్నం రామ్మూర్తి ,యూత్ అధ్యక్షుడు ఘర్షల రాజేష్ కాంగ్రెస్ నాయకులు ఘర్షణ శ్రీనివాస్ ,కరుణాకర్ మునిగేటి గిరిధర్, గడ్డం గట్టుమల్లు, బోలే షావలి, నలమాస రాహుల్ భాష బోయిన నరేష్, కొరుపెల్లి రమేష్, మేడి వెంకన్న, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించాలి

### కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 17**

కొల్లాపూర్ నియోజకవర్గం లోని దవాజిపల్లి ,బండపల్లి,కేతేపల్లి , కాల్వరాల గ్రామాలలో కేఎల్ ఐ,భీమా కాలువలను పరిశీలించి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కెసిఆర్ సర్కార్ ఉన్నపుడు ఎలా సాగునీరు అందించరో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు అర్థం అయిందని అన్నారు ఇక్కడ ఉన్న మంత్రి కి రైతులకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యారు ఈ ప్రభుత్వం రైతులకు ఒక్క పంటకు కూడా సాగునీరు అందించడం లేదు అంటే ప్రభుత్వానికి రైతులను ఆదుకొలవాలి అన్న సోయి లేదుశ్రీశైలం లో నిండుగా నీరు ఉన్న తెలంగాణ ప్రాంతానికి నీరు తీసుకోవడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది అని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు కు నీటిని తరలిస్తుంటే చోద్యం చేస్తుంది అని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకోసం పని చేస్తున్నారుఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు...

## ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

**109-ములుగు నియోజకవర్గంలో 2,09,128 మంది ఓటర్లు**

**సెప్టెంబర్ 16 వరకు దావాలు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం**

**ఫారం-6, 7, 8 ద్వారా దరఖాస్తులకు అవకాశం**

**బీఎల్ఓలతో పాటు ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు సమర్పించవచ్చు**

**ప్రతి ఓటరూ జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా ఆగస్టు17(మీడియా టుడే)**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం--2026లో భాగంగా 109-ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 109-ములుగు నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మొత్తం 2,09,128 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 1,01,964 మంది పురుష ఓటర్లు, 1,07,143 మంది మహిళా ఓటర్లు, 21 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రతి ఓటరూ తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. అర్హత కలిగిన పౌరుల పేరు ముసాయిదా జాబితాలో లేకపోయినా, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు ఉన్నా నిర్ణీత గడువులోగా సంబంధిత దావాలు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, నమోదుపై అభ్యంతరం లేదా పేరు తొలగింపునకు ఫారం-7, ఓటరు వివరాల్లో సవరణలు చేసుకోవడానికి లేదా నివాసం మారిన సందర్భంలో నమోదు మార్పు కోసం ఫారం-8ను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఓటర్లు తమ దావాలు, అభ్యంతరాలను నేరుగా తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కు సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈసీఐనెట్ యాప్ లేదా ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా కూడా సంబంధిత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. ఆఫ్‌లైన్‌లో దావాలు, అభ్యంతరాలను ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, 109-ములుగు నియోజకవర్గ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, అన్ని పోలింగ్ కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. దావాలు, అభ్యంతరాల సమర్పణకు సెప్టెంబర్ 16వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, ఓటర్ల వివరాలు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండేలా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 109-ములుగు నియోజకవర్గ ప్రజలందరూ ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి తమ పేరు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, అవసరమైన సందర్భంలో సెప్టెంబర్ 16వ తేదీలోగా ఫారం-6, ఫారం-7 లేదా ఫారం-8 ద్వారా దావాలు, అభ్యంతరాలు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు కోరారు.

# ముసాయిదా ఓటరు జాబితా విడుదల

**-క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-ఖమ్మం జిల్లాలో 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**

**-1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు.**

**-ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 16 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితా, గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందన్నారు. ఇందులో 5,24,894 మంది పురుష, 5,60,973 మంది మహిళా, 60 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,33,004 మంది అంటే 12.24 శాతం ఓటర్లను అనామలీస్ గుర్తించగా, 43,131 మంది అంటే 3.97 శాతం ఓటర్లకు మ్యాపింగ్ కానట్లు గుర్తించినట్లు మొత్తం 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

**ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాలి**

ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేనట్లయితే బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీఈఓతెలంగాణ .నైస్ .ఇన్ వెబ్‌సైట్ ద్వారా తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముసాయిదా జాబితాలో పేరు లేనట్లయితే లేదా వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 16, 2026లోగా అభ్యంతరాన్ని సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారమ్-6 ద్వారా సెప్టెంబర్ 16లోగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు.

**అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు**

ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. చనిపోయిన లేదా డూప్లికేట్ ఓటర్లపై అభ్యంతరాలు తెలియజేయడానికి ఫారమ్-7, మొబైల్ నంబర్ నవీకరణ, చిరునామా మార్పు, ఓటరు గుర్తింపు కార్డులో వివరాల సవరణలకు ఫారమ్-8 వినియోగించుకోవచ్చని వివరించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశంఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు కొనసాగుతుందని చెప్పారు.

**అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకునేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధులు బి.వేణు గోపాల్, సతీష్ బాబు, ఎం.రమేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఎం డి.తిరుపతి రావు, కె.ప్రకాశం, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సిహెచ్ నవీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు, జి.సూర్య నారాయణ, బిఎస్పీ వేల్పుల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసం నిరసన



**మీడియా టుడే ఆగస్టు 17**
**మిర్యాలగూడ( నల్లగొండ జిల్లా బ్యూరో)**

మిర్యాలగూడ: కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ డివిజన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందించడంలో జాప్యం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీవో రమణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఒంటరి మహిళ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే మహిళలకు ఎమ్మార్వో కార్యాలయం ద్వారా అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా జారీ చేయాలని కోరారు. అర్హులైన మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేయకుండా మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌కు గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎం.డి. ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు దీపిక విజయ్, జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ సుధాకర్, సందేశ్ రజిని అంజన్ రాజు, మద్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, ఎర్రమల దినేష్, నాయకులు జి.డి.ఆర్. జానీ, వార్డు ఇన్‌చార్జిలు భూక్య రాంబాబు, రమావత్ భీమ్లా నాయక్, ఐల వెంకన్న గౌడ్, కందగట్ల అశోక్, పందిరి వేణు, షేక్ మస్తాన్, షేక్ ఖలీల్, గౌటే కనకయ్య, దుర్గయ్య, ఎం.డి. గయాస్, ఆలీం, కడియం సైదులు, రాజనబోయిన గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ పాలసీ కాకుండా పెన్షనర్స్ ప్లాన్ గా మార్చారు

**సూర్యాపేట / హుజూర్ నగర్ మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 17.**

ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ హెడ్ ఆఫీస్ ఎదుట బాధితుడి ఆవేదన హుజూర్ నగర్ ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆఫీస్ లో ఐదు సంవత్సరాలకు గాను ఏడాదికి ఆరు లక్షల చొప్పున 30 లక్షల పాలసీని కట్టానని ఈ ఏడాది ఆగస్టు నెలలో టర్మ్ పాలసీ ముగిసిందని, కట్టే సమయంలో అదనంగా పద మూడు లక్షల 44 వేల రూపాయలు వస్తాయని ఇప్పుడు అలా కాకుండా ఇన్సూరెన్స్ పాలసీ కాకుండా పెన్షన్ ప్లాన్ గా మార్చారని హుజూర్ నగర్ కు చెందిన ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఖాతాదారుడు బోనాల నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ హెడ్ ఆఫీస్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టర్మ్ పాలసీ ముగిసిన ఏడాదికి గత సంవత్సరం ఆగస్టు 19 2025న ముగిసిన ఏడాదికి 20 లక్షలు రూపాయలు ఇచ్చారని మిగతా 13 లక్షల 44వేల రూపాయలు పెన్షన్ గా నెలకు 7వేల రూపాయలు జీవితాంతం పాలసీదారుడుకి, అనంతరం నామినీకి వస్తాయని చెప్పారని తెలిపారు. తనలాగా ఏ పాలసీదారుడు అన్యాయానికి గురి కావద్దని ఆలోచించి పాలసీలలో చేరాలని విజ్ఞప్తి చేశారు. తన పాలసీని పెన్షనర్ ప్లాన్ కాకుండా ఇన్సూరెన్స్ పాలసీగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. వివరణయస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటామని ఇప్పుడు మార్చడానికి అవకాశం ఉండదని మెయిల్ తో పాటు టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట ఏరియా మేనేజర్ సతీష్ తెలిపారు.



## కోమటిపల్లిలో రూ.2.50 లక్షలతో ఉచిత వాటర్ ప్లాంట్

### ఎన్నికల హామీ మేరకు సొంత నిధులతో నిర్మాణం -- ప్రారంభించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి రెండో వార్డులో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో సుమారు రూ. 2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఉచిత నీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తన స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సొంత నిధులతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతోనే ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావించానని, అందులో భాగంగానే సొంత నిధులతో వాటర్ ప్లాంట్‌ను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లోనూ కొనసాగిస్తానని పేర్కొన్నారు. హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులుఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తమ వార్డుకు ఉచిత వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకురావడంపై కోమటిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించినందుకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్ ఆధ్వర్యంలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, కౌన్సిలర్లు మద్దెల మాధవి, రమేష్, చరిత, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, కల్వకుంట సర్పంచ్ అందెకొండ రెడ్డి, రాజు యాదవ్, పాతూరు సిద్ధరాములు, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, శ్యామ్ రెడ్డి, హైమద్, మావురం రాజు, విద్యాకర్ తదితరులతో పాటు కోమటిపల్లి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్టలపై ఫార్మ్ ల్యాండ్ పేరుతో ప్లాట్ల విక్రయాలు

## -- హామీలపై అనుమానాలు





నారాయణఖేడ్, ఆగస్టు 17: నగల్గిద్ద మండలం కరస్‌గుత్తిలోని గంగారాం తండా సమీపంలో పి.ఎల్.సి ఫార్మ్ ల్యాండ్ పేరుతో గుంటల చొప్పున ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీం ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ఎర్రచందనం, వివిధ రకాల మొక్కలు పెంచుతామని, రిసార్ట్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. గుట్టలపై చుక్క నీరు కూడా అందుబాటులో లేదని, విద్యుత్ సౌకర్యం లేదని, ప్రతిపాదిత రిసార్ట్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలకు సంబంధించి వాస్తవంగా ఏ మేరకు ఏర్పాట్లు చేస్తారని ప్రశ్నించారు. చుట్టుపక్కల రైతులకు ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యుత్ ను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు.

**గుంటల చొప్పున విక్రయాలు.. అనుమతులు ఉన్నాయా?**

ఫార్మ్ ల్యాండ్‌ను గుంటల చొప్పున విభజించి విక్రయిస్తున్నట్లయితే, భూమి స్వభావం, యాజమాన్య హక్కులు, లేఅవుట్ అనుమతులు, భూవినియోగ మార్పులు తదితర అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. గుట్ట ప్రాంతాన్ని ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? కొనుగోలుదారులకు ఇచ్చే హామీలకు చట్టబద్ధమైన ఆధారం ఉందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**ప్రచారంలో ఒకటి.. క్షేత్రస్థాయిలో మరొకటా?**

ఎర్రచందనం, మొక్కల పెంపకం, రిసార్ట్, స్విమ్మింగ్ పూల్ వంటి అంశాలతో ప్రచారం చేస్తూ కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం అక్కడ నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రిసార్ట్ లేదా స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**అధికారుల విచారణకు డిమాండ్**

గుట్ట ప్రాంతంలో జరుగుతున్న ఫార్మ్ ల్యాండ్ విక్రయాలపై రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్/పట్టణ ప్రణాళిక, మైనింగ్, అటవీ తదితర సంబంధిత శాఖలు సంయుక్తంగా తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. భూమి రికార్డులు, సర్వే నంబర్లు, అనుమతులు, లేఅవుట్ స్థితి, నీరు--విద్యుత్ సౌకర్యాలు, ప్రచారం చేస్తున్న సౌకర్యాల వాస్తవ పరిస్థితులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలి**

ఫార్మ్ ల్యాండ్ కొనుగోలు చేసే ముందు భూమి రికార్డులు, టైటిల్, లేఅవుట్ అనుమతులు, భూవినియోగం, సంబంధిత శాఖల అనుమతులు, రిజిస్ట్రేషన్‌కు అర్హత వంటి అంశాలను అధికారికంగా పరిశీలించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం బ్రోచర్లు, ప్రకటనలు లేదా మౌఖిక హామీల ఆధారంగా పెట్టుబడి పెట్టకుండా పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# అక్రమ వేటగాళ్లను కఠినంగా శిక్షించాలి

**-నవీన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

జంతువులను వేటాడటానికి అక్రమంగా వేటగాళ్లు విద్యుత్తు ఉచ్చులకు జంతువులతో పాటు సాధారణ మనుషులు ఫారెస్ట్ అధికారులు బలి అవుతున్నారు. వారి ఆగడాలకు అంతులేకుండా పోయింది. దీనిలో భాగంగా ఇటీవల కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోతు దేవ్లా నాయక్ గారి కుమారుడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ కర్తవ్య నిర్వహణలో భాగంగా ఫారెస్ట్ లో అక్రమంగా వేసిన విద్యుత్ తీగల కు తగిలి దుర్మరణం చెందారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు, పుచ్చకాయల వీరభద్రం ధనియాకుల హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించి నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ వేటగాళ్లను, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా భవిష్యత్తులో ఇలాంటి అధికారులను పోగొట్టుకోకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబానికి మేము వెన్నుదన్నుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, ముత్యాల సత్యనారాయణ ఉన్నం వీరేందర్ రావూరి శ్రీనివాస్, ఏపూరి మల్లికార్జున్ దేగల ఉపేందర్ లక్ష్మణ్, మరియు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓఎర్రయ్యనుసన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు.అంజని



**నేలకొండపల్లి ఆగస్టు 17 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య కు ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు రావడం తో ఆయన్ను సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజులు శాలువాతో ఘనంగాసన్మానించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ ఎర్రయ్యకు వరుసగా రెండోసారి ఉత్తమ ఎంపీడీఓ అవార్డు రావడానికికారణంనేలకొండపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో ముందుంచడమేనని ఆయన అన్నారు.మండలంలో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఒక అధికారిగా కాకుండా కుటుంబ సభ్యుడిలా ఉంటారనిఆయనతెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్. వీరబాబు.కొండమీద వెంకన్న , సోమన బోయిన నవీన్, కడియాలనరేష్, షేక్ లాల్ పాషా.గడిపల్లినవీన్.బచ్చలకూరి వీరబాబు,బచ్చలకూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

**గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలి -ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి**

**అత్యవసర సమస్యలపై తక్షణమే స్పందించాలి -ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలి**

**ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలి - మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి**

**అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా ఆగష్టు17(మీడియా టుడే)**

ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని,మండల ప్రజావాణి కి వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం తెలియజేయాలని,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని,అత్యవసర సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని, ప్రజలను సమస్యలను పరిష్కరించడంలో అధికా రులు కాలయాపన చేయకూడదని,ఒంటరి మహిళలు, వితంతువుల ,వికలాంగుల పింఛన్ దరఖా స్తులను 31లోగా స్వీకరించాలని,స్థానిక అధికారులు మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని,అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని,ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాలు, హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే గ్రీవెన్స్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమ వారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజల నుంచి దరఖాస్తులను క్రమపద్ధతిలో స్వీకరించాలని, స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను సంబంధిత జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి వాటిపై సమాధానం తెప్పించి దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు.గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతి దరఖాస్తు దారుడి సెల్‌ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలన్నారు. సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో ముందుగానే తెలియజేయడంతో పాటు, నిర్ణీత సమయంలో దరఖాస్తు పరిష్కారమైందా లేదా, పరిష్కారం కాకపోతే కారణం ఏమిటనే విషయాన్ని సంబంధిత వ్యక్తికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.అత్యవసర సమస్యల విషయంలో అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు అవసరమైన సమయాన్ని అంచనా వేసి, కనీసం వారం రోజుల్లో దరఖాస్తుదారులకు పురోగతిపై సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.మండలాల వారీగా గ్రీవెన్స్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం ద్వారా జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య తగ్గడంతో పాటు స్థానికంగానే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు విధులను బాధ్యతగా, చిత్తశుద్ధితో నిర్వహించి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార దిశగా పరిశీలించాలని సూచించారు.ఒంటరి మహిళలు, వితంతువులకు, సంబంధించిన పింఛన్ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా అన్ని గ్రామాల నుంచి పూర్తిస్థాయిలో స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హుల పింఛన్లకు ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేదనే పరిస్థితి తలెత్తకుండా ఎంపీడీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలు, అంతర్గత వాడలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. పస్రా, గోవిందరావుపేట, చల్వాయి తదితర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, ఎస్టీ తండాలు, గూడేల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత, సీసీ రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో వరుణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సీలింగ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం డిమాండ్**



**తేదీ: 17-08-2026ప్రదేశం: నాగల్గిద్ద**

నాగల్గిద్ద మండల పరిధిలోని ఔదత్పూర్ గ్రామంలో గల ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు, దళారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (చీఎ=ూజీజ) రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం డిమాండ్ చేశారు.ఈరోజు (సోమవారం) నాగల్గిద్ద మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో ఆయన అధికారులకు రాతపూర్వక ఫిర్యాదును సమర్పించారు.ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ.. ఔదత్పూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 12 మరియు 15లలో ఉన్న విలువైన ప్రభుత్వ సీలింగ్ భూమిని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు దళారులు, అక్రమార్కులు చట్ట విరుద్ధంగా సెల్ డీడ్ అమ్మకపు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా కొందరు రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఈ అమ్మకపు రిజిస్ట్రేషన్‌కు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు.ఈ భారీ భూకుంభకోణంపై గతంలోనే తాము జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీఓ (=ఞూ), మరియు స్థానిక తహసిల్దార్లకు అన్ని ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఉదాసీనత వల్లే అక్రమార్కులు యథేచ్ఛగా ప్రభుత్వ భూములనుకాజేస్తున్నారని దుయ్యబట్టారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన ప్రస్తుత ప్రభుత్వం ఈ భూవ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతికి పాల్పడిన అధికారులను, దళారులను కఠినంగా శిక్షించాలని కోరారు. తక్షణమే ఆ సర్వే నంబర్ల రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, సదరు భూమిని తిరిగి ప్రభుత్వం తన స్వాధీనంలోకి తీసుకోవాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన, కమిషన్ తరపున న్యాయపోరాటం చేస్తామని అబ్దుల్ రహీం హెచ్చరించారు.ఇట్లు,(అబ్దుల్ రహీం)రాష్ట్ర చైర్మన్,నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలను కొనసాగించాలి : నామ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో నాడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు. హైకోర్టులో ఈ పథకాలపై విచారణ జరుగుతున్న సమయంలో ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, పథకాల ప్రయోజనాలు అర్హులైన కుటుంబాలకు అందేలా న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పేద కుటుంబాలు నష్టపోయే పరిస్థితి రావద్దని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటే.. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ హామీ అమలుపై స్పష్టత లేకుండా పోయిందని నామ విమర్శించారు. పేదల పెళ్లిళ్ల విషయంలో రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నామ డిమాండ్ చేశారు. ఈ పథకాల అమలుపై నెలకొన్న అనిశ్చితికి తెరదించి, పేద కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

# అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

**చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం**

**బాణాల అబ్రహం రాష్ట్ర కార్యదర్శి,**



**నడిగూడెం , ఆగస్టు 17 (మీడియా టుడే) -:**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వ హించనున్నారు దీనికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు కాగిత రామచంద్రపురం సిరిపురం నడిగూడెం గ్రామాల్లో పంపిణీ చేసిన అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 25న (ఈ నెల) మధ్యాహ్నం ఒంటి గంటకు కోదాడ పట్టణంలోని వర్తక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు తరలి రావాలని పిలుపునిచ్చారు.గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, దళితులకు ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ కు అమ్ముకునే హక్కు కల్పిస్తామని ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీల డిక్లరేషన్ లో హామీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి. భూమి లేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థు లకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలం లో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం తో పాటు దళితుల సమస్యలను పరిష్క రించాలని కోరారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అబ్రహం హెచ్చరించారు. బహిరంసభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాట్లాడారు

మీడియా టుడే
మంగళవారం,ఆగస్టు 18, 2026

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 80 ఫిర్యాదులు



**నిజామాబాదు ఆగష్టు 17 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భరత్ మిత్రా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, ట్రైనీ ఆర్డీఓ సందీప్, రూరల్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే బిఎంఎస్ ప్రధాన లక్ష్యం

-కనీస వేతనాలు పెంచి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలి
-నగరంలో బిఎంఎస్ డిమాండ్స్ డే ధర్నా
-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం
బిఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొరెంట్ల, యార్లగడ్డ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) నిరంతరం పోరాటం చేస్తోందని బిఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొరెంట్ల నారాయణ, యార్లగడ్డ రాఘవరావు అన్నారు. డిమాండ్స్ డే సందర్భంగా బిఎంఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సోమవారం నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే దేశ ఆర్థిక పరిస్థితి మరింత బలపడుతుందని వారు అన్నారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా కార్మికులకు మెరుగైన వేతనాలు సామాజిక భద్రత వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ఆ దిశగా కార్మికుల ప్రయోజనాలకు సమకూర్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. కార్మికులకు సామాజిక పద్ధతి నిజమైన భరోసాగా పరిగణించి ఈపీఎఫ్ ఈఎస్ఐసి వంటి సామాజిక భద్రత వ్యవస్థలు కార్మికుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవని అన్నారు. ప్రస్తుతం ఉన్న వేతన పరిమితులను పెంచడం ద్వారా మరింత మంది కార్మికులకు సామాజిక పద్ధతిగా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని నారాయణ, రాఘవరావులు ప్రభుత్వాన్ని కోరారు. దేశ హితం, పరిశ్రమహితం, కార్మిక హితం, అనే ఆశయంతో కార్మికుల హక్కుల గౌరవం సంక్షేమం సామాజిక పద్ధతి కోసం బిఎంఎస్ నిరంతరం పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల కనీస వేతనాన్ని నెలకు రూ.30,000కు పెంచాలని, ఈఎస్ఐసి వేతన పరిమితిని రూ.21,000 నుంచి రూ.42,000 కు పెంచాలి. ఈపీఎఫ్ వేతన పరిమితిని రూ.15,000 నుంచి రూ.30,000 కు పెంచాలి. బోనస్‌కు సంబంధించిన వేతన పరిమితిని రూ 7,000 నుంచి రూ 18,000 కు పెంచాలి, బోనస్ అర్హతకు సంబంధించిన వేతన పరిమితిని రూ. 21,000 నుంచి రూ.42,000కు పెంచాలని, కార్మికుల కనీస పెన్షన్‌ను రూ. 7,500కు పెంచడంతో పాటు కరువు భత్యం, వైద్య సదుపాయాలు కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కార్మిక వ్యతిరేక నిబంధనలను తొలగించి, కార్మికుల హక్కులకు రక్షణ కల్పించే విధంగా లేబర్ కోడ్‌లను అమలు చేయాలని, గ్రాట్యుటీ పరిమితిని రూ.40 లక్షలకు పెంచాలని, బ్యాంకింగ్ రంగంలో వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలనే డిమాండ్లతో వారు కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని బి ఎం ఎస్ అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, రాఘవరావులు కోరారు. కార్మికుల సమస్యలను కేవలం ఆర్థిక అంశంగా కాకుండా కార్మిక కుటుంబాల జీవన భద్రత, సామాజిక న్యాయం దేశ ఆర్థిక ప్రగతికి సంబంధించిన అంశంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అవసరమైన అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో ఉద్యమాలను కొనసాగిస్తామని, కార్మికుల గొంతుకగా బిఎంఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోడుపునూరి రవీందర్, రాయల సీతయ్య, తోట పున్నారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేణుగోపాల్ రావు, జాయింట్ సెక్రెటరీలు కామని వెంకటేశ్వర్లరావు, మిక్కిలినేని సునీల్, కార్తీక్ మాధవి, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ పర్యాటక కేంద్రంగా మెదక్ ఖిల్లా

### ఖిల్లాపై ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ ఆవిష్కరణ -రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17:**
చారిత్రక మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తాయని రాష్ట్ర గనులు, భూగర్భ, ఉపాధి కార్మిక, పారిశ్రామిక శాఖల మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మెదక్ పట్టణంలోని చారిత్రక ఖిల్లాపై భారత తపాలా శాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టల్ కవర్, పోస్టల్ స్టాంప్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్న కుమార్, పోస్టల్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మెదక్ ఖిల్లాకు ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. పురాతన కాలంలో నిర్మించిన ఈ చారిత్రక కట్టడం పేరుతో ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ విడుదల చేయడం అభినందనీయమని, ఇందుకు భారత తపాలా శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ కింద ఖిల్లా అభివృద్ధికి చర్యలు**

మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. కేంద్ర పర్యాటక శాఖ నుంచి అవసరమైన నిధులను సుకురావడానికి ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. మెదక్ జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటక రంగంలో జిల్లాకు మరింత గుర్తింపు తీసుకువస్తామని స్పష్టం చేశారు.
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మెదక్ జిల్లా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మెదక్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మెదక్ చర్చి అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. మెదక్ ఖిల్లా, మెదక్ చర్చి సహా జిల్లాలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**మెతుకు సీమ చరిత్రను గుర్తుచేసిన ఎంపీ**

మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ ప్రాచుర్యాన్ని గుర్తించి భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోస్టల్ స్టాంప్, కవర్‌ను విడుదల చేయడం సంతోషకరమన్నారు. పురాతన కట్టడంగా పేరొందిన మెదక్ ఖిల్లాను స్వదేశీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం శుభ పరిణామమని అన్నారు.

**కాకతీయుల కాలంలో మెదక్ ప్రాంతాన్ని మెతుకు సీమ**గా పిలిచేవారని ఎంపీ గుర్తుచేశారు. మంజీరా పరివాహక ప్రాంతంలో పండిన వరితో కాకతీయ రాజులకు అన్నం అందించిన ప్రాంతం కావడంతో మెతుకు సీమగా పేరు వచ్చిందన్నారు. అనంతరం వివిధ రాజకీయ కారణాలు పాలకుల నిర్లక్ష్యం వల్ల మెదక్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందని తెలిపారు. ఒక దశలో మెతుకు సీమ జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ప్రజలు నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చివరకు ప్రజల పోరాట ఫలితంగా మెదక్ జిల్లా సాధించుకోవడం జరిగిందని రఘునందన్ రావు పేర్కొన్నారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడటంతో పాటు మెదక్‌ను పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తే జిల్లాకు ఆర్థికంగా, సామాజికంగా మరింత ప్రయోజనం చేకూరుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17**
మాజీ శాసనమండలి సభ్యులు, మెతుకుసీమ ముద్దుబిడ్డ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు బట్టి జగపతి, ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శేరి సుభాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మెదక్ పట్టణంలోని ఇంద్రపురి కాలనీ 5వ వార్డులో కాలనీ అధ్యక్షుడు గోపాల్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాలనీ వాసులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండలంలోని సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తల సందడితో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. రామాయంపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాపన్నపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేరి సుభాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నశంకరంపేట మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సుభాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, మెదక్ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో శేరి సుభాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి సహాయకులు, ఇతరులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ శేరి సుభాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలోనూ పెద్ద ఎత్తున నిర్వహించిన జన్మదిన వేడుకలు శేరి సుభాష్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులకు ఉన్న ప్రత్యేకమైన అభిమానం, ఆత్మీయ అనుబంధానికి నిదర్శనంగా నిలిచాయి.

# కల్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసే కుట్రలు ఆపాలి

### హైకోర్టు స్టే పేరుతో పేదింటి ఆడబిడ్డలకు అన్యాయం చేయొద్దు

### నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ నిరసన -- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 17 మీడియా టుడే )**
పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆపాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం రూపొందించిన పథకాలను రాజకీయ కక్షతో అడ్డుకోవడం సరికాదని వారు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొగ్రి రాజు యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాచర్ల ప్రభాకర్, హరినాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ అందించిన భరోసా**

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు ఆర్థికంగా పెద్ద భారంగా మారుతున్న పరిస్థితిని గమనించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా మైనారిటీ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ గత ప్రభుత్వం భరోసా కల్పించిందని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో ఎంతో ప్రాధాన్యత కలిగినవని తెలిపారు.

**హైకోర్టు స్టేపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?**

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో హైకోర్టు స్టే విధించినప్పటికీ, ఆ స్టేపై కాంగ్రెస్ ప్రభుత్వం తగిన విధంగా స్పందించకుండా, కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హైకోర్టు ఇప్పటికే పలుమార్లు గడువు ఇచ్చినా కౌంటర్ దాఖలు చేయకపోవడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. స్టే అంశాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాల్సిన సమయంలో మౌనం పాటించడం వల్ల పేదింటి ఆడబిడ్డలకు నష్టం జరుగుతోందని అన్నారు.

**ఎన్నికల హామీ ఏమైంది?**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పేద ఆడబిడ్డల వివాహాలకు రూ.లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా, ఇప్పటికే అమలులో ఉన్న కల్యాణ లక్ష్మి పథకాన్ని కూడా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ప్రజల్లో తమపై వ్యతిరేకత పెరుగుతుండటంతోనే పేదల కోసం అమలులో ఉన్న పథకాలను కూడా నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

**కేసీఆర్‌పై కక్ష ఉంటే పేదలపై ఎందుకు?**

"కేసీఆర్‌పై రాజకీయ అక్కసు ఉంటే ఉండవచ్చు.. కానీ ఆ అక్కసును పేద ప్రజలపై చూపించవద్దు" అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తే ప్రజల్లో కేసీఆర్ పేరు మళ్లీ వినిపిస్తుందనే రాజకీయ ఆలోచనతో పథకాలను నిలిపివేయడం లేదా నిర్వీర్యం చేయడం సరికాదని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

**పేదల సంక్షేమంపై రాజకీయాలు వద్దు**

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కేవలం ప్రభుత్వ పథకాలు మాత్రమే కాదని, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ కార్యక్రమాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ పథకాలపై ఆధారపడుతున్న వేలాది కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పథకాల అమలులో జాప్యం జరిగితే పేద కుటుంబాలు అప్పులు చేసి తమ పిల్లల పెళ్లిళ్లు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది**

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు స్టే అంశంపై వెంటనే స్పందించి, అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగిస్తూ పేదింటి ఆడబిడ్డలకు భరోసా కల్పించాలని కోరారు. పేదల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు. "పేదల పథకాలను కాపాడే వరకు పోరాటం ఆపేది లేదు" అని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తల పాల్గొనడంఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎండి జానీ, ఎండిచోటు మమ్మద్, వార్డు మెంబర్ ఎండి పాషా, మాజీ సర్పంచ్ గుగులోత్ తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనిల్, ఏనుగందుల రాజయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

మీడియా టుడే
మంగళవారం,ఆగస్టు 18, 2026

# ప్రభుత్వ జూనియర్ కళాశాల బీసీ హాస్టల్ వార్డెన్ ని తొలగించాలి

**డిచిపల్లి ప్రజావాణికి పిర్యాదు**

**మాజీ పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్**



**నిజామాబాదు ఆగష్టు 17 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల బీసీ హాస్టల్ వార్డెన్ ని తొలగించాలని పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో డిచిపల్లి ప్రజావాణికి పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వాసరి సాయినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ లో వార్డెన్ అంజు మేడం విద్యార్థులకు పురుగుల అన్నం, బల్లి పడ్డ అన్నం తిని చాలా మంది విద్యార్థులకు శరీరం పైన దురదలు, వాంతులు జరిగాయి,హాస్టల్ లో కూరగాయలు కూడ కుళ్ళిపోయినవి పెట్టడం, చింత చారుతో అన్నం పెట్టడం, మెనూ ప్రకారం ఫుడ్ పెట్టడం లేదు. కరీస్ బాగాలేదు అని చెప్పితే టీ సి తీసుకోని వెళ్ళిపో అని బెదిరించడం చేస్తుంది. అని విద్యార్థులు తెలియజేశారు.విద్యార్థులఆరోగ్యం తో ఆటలాడుతున్న వార్డెన్ ని తొలగించాలని పి డి ఎస్ యూ డిమాండ్ చేస్తుంది. హాస్టల్ భవనం లోకి పెద్ద ఎలుకలు వస్తున్నాయి అని సాయినాథ్ అన్నారు. చదవాలంటే మొదలు ఆరోగ్యంగా ఉండాలి. కాని ఈ హాస్టల్లో ఫుడ్ బాగాలేక అనారోగ్యనికి గురి అవుతున్నారు అని వరన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకోని విద్యార్థులకు పర్మనెంట్ హాస్టల్ భవనం నిర్మించాలని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో 30 మంది హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబిటిఈటి కాపాడాలి.. జీవో 97 ను రద్దు చేయాలి. ఎస్ఎఫ్ఐ నిరసన



**మీడియా టుడే: (ఆగస్టు 15) : నిజామాబాద్ జిల్లా**
సీబీటీఈటీని పరిరక్షించాలని, డిప్లమా కోర్సులను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానించే శక్తి పాలసీని, జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ గర్ల్స్ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. డిప్లమా విద్యను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ పేరుతో సీబీటీఈటీ బోర్డును తొలగించే చర్యలను నిలిపివేయాలని కోరారు. పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ కోర్సులుగా అప్‌గ్రేడ్ చేసి, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, నాగరాజు, లక్ష్మీపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ వీరబాయిను సన్మానించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 17:**
చౌటుప్పల్ మండలం లోనీ ప్రజలకు వివిధ విభాగాలలో ఉత్తమ సేవలుఅందించినందుకు యాదాద్రి జిల్లాలో ఉత్తమ తహశీల్దార్ గా ఎంపికై స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కార్యాలయం చేతుల మీదుగా ఉత్తమ తాహసిల్దార్ అవార్డు అందుకున్న తహసిల్దార్ వీరబాయ్ ని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు బాణాల రాంరెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి, బతుల శ్రీహరితూర్పుంటి రవి, లచ్చునాయక, తిగుళ్ళ బాలరాజు, జిపిఓ లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అచ్చంపేట మైనారిటీ బాలుర గురుకులం విద్యార్థి.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17):



నాగర్కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి పట్టణ సమీపంలోని జేపీనగర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మైదానం లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో అచ్చంపేట మైనారిటీ బాలుర గురుకులం పాఠశాల విద్యార్థి ఆర్. యువరాజు తన ప్రతిభ కనభరిచాడని పాఠశాల ప్రిన్సిపాల్ జె. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -14 విభాగం షాట్ పుట్ పోటీలో పాల్గొని మొదటి స్థానం లో నిలిచాడన్నారు.హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లయ్య ను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# చెత్త డంపింగ్‌తో నరకం.. నాచారం ప్రజల గగ్గోలు!

**కాలనీ పరిసరాల్లో విచ్చలవిడిగా వ్యర్థాల డంపింగ్**

**దుమ్ము, దుర్వాసనతో ప్రజల అవస్థలు.. అధికారుల తీరుపై ఆగ్రహం**

**సమస్యను పట్టించుకోని ప్రభుత్వంపై స్థానికుల మండిపాటు**



ఉప్పల్, ఆగస్టు 17 (మీడియా టుడే ప్రతినిధి)
నాచారం డివిజన్ పరిధిలోని నాచారం, ఎర్రగుంట, బాబానగర్, దుర్గా నగర్, హనుమాన్ నగర్, సెవెన్ హిల్స్ కాలనీ పరిసరాల్లో చెత్త, వ్యర్థాలను డంపింగ్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యర్థాల నుంచి వస్తున్న దుమ్ము, దుర్వాసనతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం..**
చెత్త డంపింగ్‌పై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, కాలనీ పరిసరాల పరిశుభ్రతపై ప్రభుత్వానికి, అధికారులకు కనీస శ్రద్ధ లేదని మండిపడుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనకు సిద్ధం..**
కాలనీ పరిసరాలను చెత్త డంపింగ్ ప్రాంతాలుగా మార్చడం వెంటనే నిలిపివేయాలని, ఇప్పటికే పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేశారు. సమస్యపై అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ మేరకు పొన్నాల రాజ్, సోఫీ, లింబజ్జి, శ్రీను తదితరులు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, అలాగే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ప్రజల సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఫూలే, అంబేద్కర్ జీవితమే సందేశం

**కర్నూల్ ఎంపి మల్లు రవి -మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి.**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



**మహబూబ్‌నగర్. ఆగస్టు17 (మీడియాటుడే):-**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ఇంతటి గొప్ప కార్యక్రమంలో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహానీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి అడుగుజాడల్లో పయనిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ముఖ్యంగా విద్యార్థులు చదువును జీవితంలో ప్రధాన లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహానీయులు తమ జీవితాలను అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని, విద్య, జ్ఞానం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు తీసుకురావచ్చని విశ్వసించారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జ్ఞానాన్ని సంపాదించుకున్నప్పుడే రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా సాధించగలరని తెలిపారు. పేద, అణగారిన వర్గాలకు చెందిన పిల్లలకు విద్య అందించడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. "మన పిల్లలకు సరైన సాన్నిధ్యం, ప్రోత్సాహం, విద్య అందిస్తే వారు వజ్రాలుగా మారుతారు. లేకపోతే వారి ప్రతిభ మట్టిలో కలిసిపోయే ప్రమాదం ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రతి సమావేశంలోనూ ప్రజా సమస్యలతో పాటు పిల్లల చదువు, వారి భవిష్యత్తు, విద్యా అవకాశాలపై కూడా చర్చించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహబూబ్‌నగర్ నగరంలో విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను తీసుకొస్తున్నామని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్ ఐటీ, ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల వంటి ఉన్నత విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంస్థల ద్వారా ముఖ్యంగా పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని అన్నారు. ట్రిపుల్ ఐటీలో మహబూబ్‌నగర్ విద్యార్థులకు గణనీయమైన సంఖ్యలో సీట్లు సాధించుకున్నామని, వాటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంబేద్కర్, పూలే ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు రాబోయే ఐదు సంవత్సరాలను విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ పిలుపునిచ్చారు. "మన పిల్లలకు జ్ఞానం అందించాలి. వారికి సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలి. వారు ఉన్నత విద్యను అభ్యసించి దేశంలోనే అత్యున్నత స్థానాలకు చేరేలా చేయాలి. ఇదే మహానీయుల ఆశయాలకు మనం ఇచ్చే నిజమైన గౌరవం" అని అన్నారు. పిల్లలకు పుస్తకాలు అందించడం, విద్యా సహాయం చేయడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర అణగారిన వర్గాలకు సంబంధించిన సమస్యలు ఎక్కడ ఎదురైనా వాటిని గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. సమస్యలను కేవలం చర్చించడం కాకుండా వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం అవసరమని తెలిపారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎదురవుతున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను సూచించే సంస్థలు మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. మహానీయులు చూపించిన సామాజిక చైతన్యం, పోరాట పటిమ, సమస్యలను అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపించే దృక్పథం ప్రతి ఒక్కరిలోనూ పెంపొందాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వారి స్ఫూర్తిని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఏర్పడిందని అన్నారు. వారి విగ్రహాలకు పూలమాలలు వేయడంతో కార్యక్రమం ముగిసిపోకూడదని, వారి ఆశయాలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే వారికి నిజమైన నివాళి లభిస్తుందని అన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను చదివించాలని, ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, ప్రతి ఉద్యోగి తన వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును బలంగా నిర్మించగలిగితేనే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పూలే చూపిన విద్యా మార్గం, అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం మనందరికీ శాశ్వత మార్గదర్శకాలని, ఆ మార్గంలో నడుస్తూ పేద, అణగారిన వర్గాల పిల్లలకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడమే మన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా , చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్ఈ భీమా నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దు చేస్తే తెలంగాణ అగ్నిగుండంగా మారుతుంది

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం**

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17**
పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. పేద కుటుంబాలకు భరోసాగా ఉన్న ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసే ప్రయత్నం చేస్తోందని ఆమె ఆరోపించారు. ళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ పథకాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ హైకోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేస్తోందని ఆమె ఆరోపించారు. పేద కుటుంబాలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.




**యాప్‌ల పేరుతో రైతులకు యూరియా కష్టాలు**
రైతులకు యూరియా అందించడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పద్మాదేవేందర్ రెడ్డి ఆరోపించారు. యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం మానుకుని, వారికి అవసరమైన యూరియాను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తున్నాయని, వాటిని రద్దు చేయాలని చూస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని పద్మాదేవేందర్ రెడ్డి హెచ్చరించారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాలను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్, మెదక్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గడ్డమీది కృష్ణ గౌడ్, న్యాయవాది జీవన్ రావు, కౌన్సిలర్లు మామిండ్ల ఆంజనేయులు, మ్యాదరి దీపక్ కుమార్, సాయి, జుబేర్ అహ్మద్, మాయా గంగమణి మల్లేశం, రామాయంపేట బీఆర్ఎస్ కౌన్సిలర్ చరిత తదితరులు పాల్గొన్నారు.అలాగే మెదక్, రామాయంపేట, పాపన్నపేట, నిజాంపేట, శంకరంపేట మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# భర్త ప్రాణాలకు ఆపద.. దాతల సాయం కోసం కుటుంబం ఎదురుచూపు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 17 (మీడియా టుడే):**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని బేగంపేట వెల్‌నెస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన భర్త గంధమల్ల నాగరాజు ప్రాణాలు కాపాడేందుకు ఆర్థిక సాయం చేయాలని భార్య గంధమల్ల మమత దాతలకు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 10న సాయంత్రం కర్కపట్ల కంపెనీల ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న నాగరాజు విద్యుత్ స్తంభాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో పక్కటెముకలు, భుజం, వెన్నుపూసకు గాయాలవడంతో పాటు ఊపిరితిత్తులు దెబ్బతిని శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మెడ నరాలు దెబ్బతినడంతో కుడి చేయి, కుడి కాలు పనిచేయడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం నాగరాజు పరిస్థితి విషమంగా ఉందని, శస్త్రచికిత్సలు, తదుపరి చికిత్సలకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు మమత పేర్కొన్నారు. తమకు అంతటి ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతలు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి తమ భర్త వైద్య చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని ఆమె కన్నీటి పర్యంతమై కోరారు. నాగారాజు స్వగ్రామం దౌలాపూర్, జగదేవ్‌పూర్ మండలం, సిద్దిపేట జిల్లా. సహాయం చేయదలచిన వారు 9866738225, 8186855008 నంబర్లలో సంప్రదించాలని కుటుంబ సభ్యులు కోరారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని హబ్సిగూడలో బీఆర్ఎస్ ధర్నా

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో భారీ నిరసన**

**పథకాలను ఎలాంటి షరతులు లేకుండా కొనసాగించాలని డిమాండ్**







**ఉప్పల్, ఆగస్టు 17 (మీడియా టుడే ప్రతినిధి):**
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు, ఆటంకాలు లేకుండా కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పథకాలను యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పథకాల అమలులో జాప్యం చేయకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చాలని కోరారు.

# జనప్రియ మహానగర్‌లో ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ బోనాలు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 17 న్యూస్**



జనప్రియ మహానగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం జరిగి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఆలయ నిర్మాణ సంప్రదాయం ప్రకారం శ్రావణ మాసం మొదటి ఆదివారం బోనాలు మరియు పోతరాజు ఊరేగింపు కార్యక్రమాన్ని జనప్రియ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలను గోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా, వాటిని త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జనప్రియ మహానగర్ నివాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చరణ్ సామిడి, వంశీ, సార్ల రవి, ఆకాష్తో పాటు జనప్రియ మిత్రమండలి సభ్యులు చంద్రశేఖర్, పవన్ కుమార్, సునీల్, శివ, శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో నేడు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో భాగంగా కేబుల్ పనులు**

**ఉప్పల్, ఆగస్టు 17 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ ఎక్స్‌రోడ్డు వద్ద ఎలివేటెడ్ కారిడార్ పనులకు సంబంధించి భూగర్భ విద్యుత్ కేబుల్ అనుసంధానం, పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం (ఆగస్టు 18) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఉప్పల్ ఫీడర్, 11 కేవీ నవభారత్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ఉప్పల్ మెయిన్‌రోడ్డులో విద్యుత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంతం, రాఘవేంద్ర కాలనీ, లక్ష్మారెడ్డి నగర్, శోభా డయాగ్నస్టిక్ సెంటర్ లేన్, పరిసర ప్రాంతాల్లో ఈ అంతరాయం ఉంటుంది.వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

# దేశంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ నంబర్ వన్

**- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17:**
దేశంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజా పాలనలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.23 వేల కోట్ల రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలకు ఈవీ వాహనాలను కూడా అందిసు _న్నామని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించిందని పేర్కొన్నారు.పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామని, పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో విద్యార్థులకు ఉచిత టిఫిన్ అందించే కార్యక్రమాన్ని కూడా చేపడతామని వెల్లడించారు. ప్రతి సంక్షేమ పథకం పేదలకు నేరుగా ఉపయోగపడాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు.గత ఏడాది 3 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఈ ఏడాది మరో 2,500 ఇళ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనూ పేదల పెంకుటిళ్లు కనిపించకుండా పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందిస్తున్నామని, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పబ్లిక్ స్కూల్స్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు పొందుపరచడంతో పాటు ఆధునిక విధానంలో కార్డులను రూపొందిస్తున్నామని తెలిపారు. గతంలో రేషన్ కార్డుల విషయంలో అవకతవకలకు అవకాశం ఉండేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు ఉండవని స్పష్టం చేశారు.భూగర్భ గనుల శాఖ ద్వారా రాష్ట్రానికి రూ.1,000 కోట్ల ఆదాయం సమకూర్చామని మంత్రి తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500 అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

# 14 ఎకరాల రెండు గంటల భూమిని అక్రమ దారులకు పట్ట చేసిన అధికారులు

**మదనగోపాల చారి కూతుర్లకు చెందాల్సిన భూమి - అక్రమ దారులకు పట్ట చేయించిన అధికారులు**

**14 ఎకరాల 2 గుంటల భూమిపై వివాదం.. 70 ఏళ్ల రెవెన్యూ రికార్డులే ఆధారం!**

**చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో అక్రమంగా ఓఆర్‌సీ, పాస్‌బుక్కులు పొందారని ఆరోపణలు.. ఎనిమిదేళ్లుగా అధికారుల చుట్టూ**

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 17**
చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో అలివేలమ్మ, వారసుడైన మనుమడు మదన గోపాల చారి కుటుంబానికి చెందిన 14 ఎకరాల 2 గుంటల భూమిపై వివాదంకొనసాగుతోంది. మదన గోపాల చారి కుటుంబం సుమారు 70 ఏళ్లుగా భూమిని సాగు చేస్తూ మోకాలో ఉందని, రెవెన్యూ రికార్డుల్లోనూ అందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని అలివేలమ్మ. మదన గోపాల చారి చూడమని వారసులు చెబుతున్నారు. మదన గోపాలచారి పేరు భూమి రికార్డె ఉందని గ్రామస్తులు తెలిపారు.అయితే మదన గోపాలచారి సోదర. సోదరీమణులు అక్రమంగా ఓఆర్‌సీలు, పాస్‌బుక్కులు పొందారని. మదన గోపాల చారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అధికారులకు లంచాలు ఇచ్చి రికార్డులు పొందారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని కేకేఏ ప్రశాంతి తెలిపారు.2018లోనే ఫారం–2 నోటీసులు2018లో మదన గోపాలచారి ఓఆర్‌సీ కోసం ఆర్డీఓకు దరఖాస్తు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2018 ఫిబ్రవరి 1న అప్పటి ఆర్డీఓ చంద్రారెడ్డి హయాంలో ఇనామ్ చట్టం ప్రకారం కాస్రా 55లోని పట్టాదారులకు ఫారం–2 నోటీసులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. కాస్రా 54 ప్రకారం కౌలు రైతుల పేర్లపై కూడా నోటీసులు వచ్చినట్లు తెలిపారు.అలివేలమ్మ వారసుడిగా మదన గోపాలచారి నోటీసుపై సంతకం చేశారని, కౌలు రైతుల్లో పలువురు మరణించినట్లు గుర్తించిన అనంతరం ఫారం–2ను తిరిగి తీసుకుని ఎమ్మార్వో నదీమ్ చెక్ నెంబర్ మెమో రాసి ఫారం–3కు పంపినట్లు తెలిపారు. అనంతరం ఫైలు నిలిచిపోయిందని ఆరోపించారు.గ్రామసభలో గ్రామస్థుల స్పష్టీకరణ.2018 మార్చి 5న పెద్దదగడలో నిర్వహించిన గ్రామసభలో అలివేలమ్మ, భర్త లేట్ గోపాలచారి కుటుంబమే అసలైన వారసులని గ్రామస్థులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సుమారు 70 ఏళ్లుగా వారే భూమిని సాగు చేస్తూ మోకాలో ఉన్నారని, ఇతర వ్యక్తులు ఎప్పుడూ భూమిపైకి వచ్చి సాగు చేయలేదని గ్రామస్థులు వెల్లడించినట్లు తెలిపారు.మదన గోపాలచారి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లకు భూమిపై మోకా లేదని, వారి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో లేవని, వారి తండ్రి సంపత్ కుమార్ చారి పేరు కూడా సంబంధిత రికార్డుల్లో లేదని మదన గోపాల చారి చూడామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

**ఎనిమిదేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ!**

ఫారం–3 కోసం చూడమని ఎనిమిదేళ్లుగా ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. పాత రెవెన్యూ రికార్డులు, ఫారం–2, ఓఆర్‌సీ తదితర ఆధారాలతో అధికారులను ఆశ్రయిస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.2022లో ఓఆర్‌సీ, పాస్‌బుక్కుల వ్యవహారం.2022 ఫిబ్రవరి 8న మదన గోపాలచారి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లుకు వనపర్తి ఆర్డిఓ సెలవులో ఉండగా వనపర్తి జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ ఇన్చార్జి తీసుకొని అప్పటి చిన్నంబావి మండల తాసిల్దార్ పాండు నాయక్ ఇద్దరు కలిసి అక్రమ పట్టాపాసుబుక్కులు ఇచ్చారు. అక్రమంగా ఓఆర్‌సీలు, పాస్‌బుక్కులు పొందిన విషయం తమ దృష్టికి వచ్చిందని కే కే ఏ ప్రశాంతి. కేకే ఏ శాంతి తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు.

**జాయింట్ కలెక్టర్ ఎదుట విచారణ**

2026 జూలై 25న ఇరువర్గాలకు జాయింట్ కలెక్టర్ కార్యాలయం నుంచి నోటీసులు పంపినట్లు తెలిపారు. విచారణ సందర్భంగా చూడమని తరఫు అడ్వకేట్ సుమారు రెండు గంటలపాటు 70 సంవత్సరాల రెవెన్యూ రికార్డులు, భూమిపై మదన గోపాలచారి, చూడమని వారి వారసుల మోకా పై ఉన్నారు. తదితర అంశాలను వివరించినట్లు పేర్కొన్నారు.విచారణకు మదన గోపాలచారి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లలో ఎవరూ హాజరు కాలేదని, మదన గోపాలచారి కుమార్తెలు కేకేఏ శాంతి, కే కే ఏ ప్రశాంతి మాత్రమే హాజరయ్యారని తెలిపారు. అక్రమంగా ఓఆర్‌సీ పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న. వారు సమయం కోరడంతో విచారణను ఆగస్టు 22కు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. అక్రమ పట్టదారులు రెవెన్యూ కోర్టులో కేసు ఉండగా ట్రాక్టర్లతో పొలం దున్నారని తెలిపారు. ఫిర్యాదు.2026 జూలై



18న ఓఆర్‌సీ పొంది భూ రికార్డుల్లో పేర్లు ఎక్కించుకున్న వారు పెద్దగడ గ్రామంలోని భూమిపైకి వచ్చి ట్రాక్టర్లతో పొలాన్ని దున్నారని కేకేఏ శాంతి, ప్రశాంతి ఆరోపించారు. ఈ ఘటనపై చిన్నంబావి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలిభూమికి సంబంధించిన 70 ఏళ్ల రెవెన్యూ రికార్డులు, గ్రామసభ వివరాలు, ఫారం–2, ఫారం–3 ప్రక్రియ, ఓఆర్‌సీ, పాస్‌బుక్కులను సమగ్రంగా పరిశీలించి వాస్తవ హక్కుదారులను నిర్ధారించాలని మదన గోపాల చారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అక్రమంగా రికార్డులు మార్చిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేకే ప్రశాంతి డిమాండ్ చేశారు .

# నిరుద్యోగ యువత భవితకు MESIC పోర్టల్ భరోసా

**- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**

**తెలంగాణలో తొలి జిల్లాల్లో మెదక్‌కు స్థానం -జిల్లా కలెక్టర్ చొరవతో ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 17:**
నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు, నైపుణ్య సంస్థలు, స్థానిక పరిశ్రమలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే మెదక్ ఎంప్లాయ్‌మెంట్, స్కిల్స్ ఢ ఇండస్ట్రీ కనెక్ట్ పోర్టల్ నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని శాంతా బయోటిక్స్ పరిశ్రమలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రత్యేక చొరవతో రూపొందించిన MESIC పోర్టల్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించేందుకు కృషి చేస్తోందన్నారు. మెదక్ జిల్లాలో అభివృద్ధి చేసిన వీజూ×జ పోర్టల్ విద్యార్థులు, ఉద్యోగార్థులు, నైపుణ్య శిక్షణ సంస్థలు, స్థానిక పరిశ్రమలను ఒక ధృవీకరించబడిన డిజిటల్ వ్యవస్థ ద్వారా అనుసంధానిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టరేట్‌కు చెందిన జిల్లా ఐటీ బృందం, ఐటీసీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వీజూ×జ పోర్టల్‌ను అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో సమీకృత ఉపాధి, నైపుణ్య వేదికను అందుబాటులోకి తీసుకువచ్చిన తెలంగాణలోని తొలి జిల్లాల్లో మెదక్ ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు.

**విద్యార్థులు--పరిశ్రమలకు వారధిగా MESIC**

మెదక్ జిల్లాలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కోసం వీజూ×జ రెండు–ట్రాక్ రిజిస్ట్రేషన్ విధానంతో పనిచేస్తుందని మంత్రి వివరించారు. ధృవీకరించబడిన విద్యార్థుల ప్రొఫైళ్లను పరిశ్రమల్లోని ఉద్యోగ అవకాశాలతో అనుసంధానిం చేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు.విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రజలకు అందుబాటులోకి రాకముందే సంబంధిత విద్యాసంస్థ ద్వారా ధృవీకరించే విధానం ఉంటుందని చెప్పారు. ప్రతి కళాశాల నుంచి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ప్లేస్‌మెంట్ మేనేజర్లుగా వ్యవహరిస్తారని వివరించారు.

**యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు**

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సుమారు 100 పరిశ్రమలు ఉన్నప్పటికీ, చాలామంది నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలకు అనుగుణంగా ఏ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో తెలుసుకోలేకపోతున్నారని తెలిపారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా జిల్లాలోనే అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో వీజూ×జ పోర్టల్‌ను రూపొందించినట్లు చెప్పారు.యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఈ పోర్టల్‌లో నమోదు చేసుకుని ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. తద్వారా స్థానిక పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగవచ్చునార ు.జిల్లాలోని పరిశ్రమలకు కూడా వీజూ×జ పోర్టల్‌లో లాగిన్, పాస్‌వర్డ్‌లను అందిస్తున్నామని, తమకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ వేదికను వినియోగించుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, ఆలయ చైర్మన్ సుబ్బారావు, ఐటీసీ ప్రతినిధి ఆనంద్, ఈడీఎం సందీప్, సర్పంచ్, అధికారులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని పారద్రోలే ఏకైక ఆయుధం 'విద్య '

**-పద్మశ్రీ మహాసహస్ర అవధాని గరికపాటి -యస్.బి.ఐ.టి లో ఆకట్టుకున్న ఓరియన్‌టేషన్ ప్రోగ్రాం**

**-ఆలోచింపచేసిన గరికపాటి సలహాలు సూచనలు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరుచకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. సోమవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2 రోజులు డిజిటల్ ఉపవాసం అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విద్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యస్.బి.ఐ.టి. లో ఉన్నత మైన విద్యా ప్రమాణాలు పాటించటంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో నిర్విరామంగా కృషి చేస్తున్నామని, కళాశాల పొందిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ మరియు యు.జి.సి అటానమస్ హోదా దీనికి నిదర్శనం అని, ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 శాతం అడ్మిషన్లు కలిగిన కళాశాలగా నిలవటం ఎంతో గర్వనీయమని ఇది మా కళాశాలపై భాధ్యతను పెంచిందని, తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చేందేందుకు తాము సాయశక్తుల కృషి చేస్తామని వెల్లడించారు. మన దేశంలో ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5 లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణా కార్యక్రమాలను, ఇంటర్న్‌షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వార బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్‌మెంట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి విశ్లేషించారు. విలువలతో కలిగిన విద్యనందించటంలో తమ కళాశాల అహర్నిసలు కృషి చేస్తుందని కళాశాల వైస్- ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విప్లవమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ మొదలగు రంగాలలో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యాలను పెంచుకోవటంలో ధృడ సంకల్పం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, హెచ్.ఒ.డిలు, కె. అమిత్ భిందాజ్, టి. చరణ్ సింగ్, కె. స్ఫూర్తి, యమ్. సుప్రియ మీనన్, యమ్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# తానూర్ ప్రజావాణికి 6 అర్జీలు

**సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీధర్ పిలుపు**



?తానూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అర్జీదారుల నుంచి స్వీకరించిన వివిధ సమస్యల దరఖాస్తులను పరిశీలించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహేందర్ నాథ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోనాల సందడిలో ఉప్పల్ డిగ్రీ కళాశాల

**అమ్మవారి భక్తిలో విద్యార్థుల సందడి**

**తెలంగాణ సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుక**



**ఉప్పల్, ఆగస్టు 17 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో సాహిత్య సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది అమ్మవారు, పోతురాజు వేషధారణలతో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పు వాయిద్యాలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ బోనాల పండుగ భక్తి, ఐక్యత, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో డా. ఎన్. రాజశ్రీ, కె. గీత, డా. ఎస్. యమునారాణి, పి. విజయ్ కుమార్, డా. వి. శ్రీనివాసరావు, డా. ఆర్. చంద్రసాగర్, డా. పి. వెంకటేశ్వర్లు, కె. స్రవంతి, ఎల్. అనూష తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ డా. ఎన్. రాజశ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు అందుబాటులో వేరుశనగ డికార్టికేటర్

**పిఏసీస్ ఢ యాప్, పి, ఓ ద్వారా ఏర్పాటు చేసిన వేరుశనగ డికార్టికేటరు ప్రారంభించిన -యం పి, ఎమ్మెల్యే.**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో పి ఎసిఎస్ఢ ఎఫ్ పి ఓ ద్వారా ఏర్పాటుచేసిన వేరుశనగ డికార్టికేటరు ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 902 ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో మునుపెన్నడూ లేని విధంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ విధానం ఏర్పడటం చాలా శుభ పరిణామం అని గుర్తు చేశారు.ఈ విధానం వలన రైతులకు నాణ్యమైన సీడును అందించడం వారు పండించిన పంటను తిరిగి ఈ సంఘాల ద్వారా కొనడం వారు పండించిన పంటకు క్వింటాల్కు 1000 రూపాయలు అదనంగా ఇచ్చి కొనుగోలు చేసి మంచి ఉత్పత్తులను చేయాలని, ముఖ్య ఉద్దేశమే ఈ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. అంత ేకాకుండా ఇక్కడ త్వరలో మీకు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసి పాల ఉత్పత్తి కేంద్రంగా మండలాన్ని తీర్చడమే తమ ఉద్దేశం అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సంఘాలు, మీడియా మిత్రులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# బీసీ ఎస్సీ ఎస్టీ మండల కమిటీ ఎన్నిక

**మీడియా టుడే ఆగస్టు 17 సారంగాపూర్ :**
సారంగాపూర్ మండలంలోని బీసీ ఎస్సీ ఎస్టీల జిల్లా అధ్యక్షులు కోఆర్డినేటర్ల సమక్షంలో సోమవారం మండల తాత్కాలిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ అల్లాడి నరసయ్య, కో కన్వీనర్ గా చింతకింది సాయన్న, సలహాదారులు పిల్లి సంతోష్,కార్యవర్గ సభ్యులు మేకల సింహం, ముద్దనవేణి కృష్ణ, సిహెచ్ లక్ష్మయ్య ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు రామగిరి రవీంద్ర మహారాజ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి

**సునిత రెడ్డి, ఐపీఎస్.,**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 17**
బాధితుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి సోమవారం ప్రజావాణిలో 11 ఫిర్యాదుల స్వీకరణవనపర్తి ఆగస్టు -17: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 11 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ గారు చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదుల్లో02 - భార్యభర్తల పిర్యాదులు 04- భూతగాదాల ఫిర్యాదులు05 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు

# ప్రజావాణి కార్యక్రమంలో 31 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 17...**
నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 31 ఫిర్యాదు లను స్వీకరించారు.

# చిన్నంబావి మండల ప్రజావాణికి మూడు దరఖాస్తులు

**మండల ఎంపీడీవో ఆదర్శ గౌడ్**



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 17**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోనే ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజావాణి కేంద్రంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామస్వామి, ఏపీవో ధనుంజయరాజుతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారని తెలియజేశారు

# హాస్టల్ భవనం మీద నుండి కిందపడి వ్యక్తి మృతి





**గచ్చిబౌలి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 17:**
రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో గత కొంతకాలంగా హాస్టల్లో ఉంటున్న ప్రకాశం జిల్లా కనిగిరి నివాసి కల్లూరి సుబ్బారావు (38)సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హాస్టల్ బిల్డింగ్ మీద నుండి కింద పడి చనిపోవడం జరిగినది.హాస్టల్ యజమాన్యం ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేయడం జరిగినది.హాస్టల్ యజమాన్యంతో మాట్లాడి సంఘటన వివరాలు సేకరించడం జరిగినది. ఇది హత్య,ఆత్మహత్య అనే కోణంలో పోలీస్ శాఖ సంఘటన స్థలంలో వివరాలు సేకరించడం జరిగింది.పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించిన ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ హత్యనా ఆత్మహత్యనా అనే కోణంలో కేసు నమోదు చేశాం అని తెలిపారు.

# నల్లని ఉలవలతో నాగదేవత అపురూప చిత్రం

**రామకోటి రామరాజు వినూత్న ఆవిష్కరణ**

**పండుగ పర్వదినాలలో ప్రత్యేక చిత్రాలను ఆవిష్కరిస్తున్న రామకోటి సంస్థ**



**గజ్వేల్ ఆగస్టు 17మీడియా టూ డే**
హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతన ఆలోచనతో శివ లింగం నాగ దేవత చిత్రాలను నల్లని ఉలువలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి సోమవారం రోజు ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతు భక్తిశ్రద్ధలతో మహిళలు ఉదయమే గుడికి వెళ్లి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. శ్రావణమాసం ఆధ్యాత్మికతకు నిలయం అన్నారు.ప్రకృతిలో లభించే సాధారణ పదార్థాలతో కూడా భక్తి భావాన్ని ప్రతిబింబించే అద్భుతమైన కళారూపాలను రూపొందించవచ్చని రామకోటి రామరాజు తన వినూత్న ప్రయత్నం ద్వారా చాటిచెప్పారు.

# లక్ష పాడి రైతు కుటుంబాల పై ఎందుకు విపక్ష

**పాడి రైతుల ధర్నాకు వెళ్ళిన గాలిపల్లి పాడి రైతులు**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 17**
: ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో లక్ష పాడి రైతు కుటుంబాల పై ఎందుకు విపక్ష. లక్ష పాడి రైతుల కుటుంబాలకు అన్యాయం జరుగుచున్నది న్యాయం చేయండి అంటూ పాడి రైతులు తలపెట్టిన ధర్నాకు గాలిపల్లి గ్రామ కరీంనగర్ డైరి అధ్యక్షుడు బద్దం రవీందర్ రెడ్డి , తూర్పు ప్రభాకర్ రెడ్డి, బద్దం స్వామిరెడ్డి, దురుముట్ల చంద్రయ్య, ఏడవెల్లి రాజు, లక్ష్మి నర్సయ్యలు తరలివెళ్లారు , వీరితో పాటు మండలంలోని పలుగ్రామల పాడి రైతులు ఈ ధర్నా లో పాల్గొన్నారు

## జేడి మల్లంపల్లిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**జేడి మల్లంపల్లి, ఆగస్టు 17,(మీడియా టుడే )**

మండల కేంద్రమైన జేడి మల్లంపల్లిలో నాగుల పంచమి పండుగ వేడుకలు భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రావణ మాసం సందర్భంగా స్థానిక నాగపుట్టల వద్దకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలు సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని శివాలయం గుడిలో భక్తులు నాగదేవతతో పాటు శివయ్య కి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు జరిపారు. ప్రాంత ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని, కుటుంబాల్లో ఆయురారోగ్యాలు కలగాలని ఆలయంలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, పిల్లాపాపలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొనడంతో మండల కేంద్రమంతా భక్తిపారవశ్యంతో పులకించిపోయింది.

## సామాజిక న్యాయవేదిక జిల్లానూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక పై కృతజ్ఞతలు అభినందనలు

**జిల్లాలో బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు పని చేస్తాం"**

**సామాజిక న్యాయ వేదిక జిల్లా నూతన అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 17 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సామాజిక న్యాయ వేదిక జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా లోని అన్ని మండలాల బి సి,ఎస్ సి, ఎస్ టీ అన్ని వర్గాల ముఖ్య నాయకులు పాల్గొని అన్ని విషయాల పట్ల చర్చించన అనంతరం జిల్లా అధ్యక్షులగా ముదిరాజ్ సామజిక వర్గానికి చెందిన ఆకుల సుభాష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గౌడ సామాజిక వర్గానికి చెందిన బండి సుదర్శన్ గౌడ్ యాదవ సామాజిక వర్గానికి చెందిన బత్తుల శ్రీధర్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా మాదిగ సామజిక వర్గానికి చెందిన మల్యాల రవి గౌరవ అధ్యక్షులగా కుమ్మరి సామజిక వర్గానికి చెందిన దామెరుపుల మధు స్వామి,కార్యదర్శులుగా గామున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సరువు కుమారస్వామి,యాదవ సామాజిక వర్గానికి చెందిన అప్పాల శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శులుగాగా లంబాడ సామజిక వర్గానికి చెందిన బానోతూ రాజు నాయక్,విశ్వ బ్రాహ్మణ సామజిక వర్గానికి చెందిన ముత్తోజు వీణ చారి, కోశాధికారి గా రజక సామాజిక వర్గానికి చెందిన పసునూటి శంకర్, ఎన్నిక కాగా సామాజిక న్యాయవేదిక జిల్లా కమిటీ ఎన్నికకు సహకరించిన పెద్దలకు అన్ని కుల సంఘాల నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## డీసీసీ కార్యాలయం ఎదుట బీజేవైఎం 'వందేమాతరం' గీతాలాపన



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 17..**

నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట బీజేవైఎం నాయకులు వందేమాతరం గీతాలాపన చేశారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్? అగ్ర నాయకులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ వందేమాతర గీతాలాపన చేయలేదని బీజేవైఎం నాయకులు ఆరోపించారు. వారికి వందేమాతర గీతం ఎలా పాడాలనేది నేర్పించేందుకు తాము కాంగ్రెస్? కార్యాలయానికి వచ్చామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట వందేమాతరం గీతాలాపన చేశామన్నారు. అయితే అప్పటికే అప్రమత్తమైన పోలీసులు బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. వారిని అక్కడి నుంచి స్థానిక పోలీస్?స్టేషన్?కు తరలించారు. అంతకుముందు కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్?,కార్పొరేటర్లు కల్పె అర్చన చిరంజీవి,సుధీర్?, శశాంక్?,శ్రావణ్? పలువురు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్? ఇంటి ముట్టడికి పీడీఎస్‌యూ యత్నం.. పలువురి అరెస్ట్

**నిజామాబాదు ఆగష్టు 17 (మీడియా టుడే ప్రతినిధి):**



ఫీజు రీయింబర్స్?మెంట్?, స్కాలర్?షిప్?లు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్?యూ నాయకులు డిమాండ్? చేశారు. సోమవారం నగరంలోని పీసీసీ చీఫ్? బొమ్మ మహేష్? కుమార్? గౌడ్ ?ఇంటిని ముట్టడించేందుకు యత్నించారు.బకాయిలు విడుదల చేయాలినగరంలోని నాల్గో టౌన్? పరిధిలోని బస్వా గార్డెన్? సమీపంలో ఉన్న పీసీసీ చీఫ్? ఇంటికి పీడీఎస్?యూ నాయకులు చేరుకున్నారు. ఏళ్లుగా పెండింగ్?లో ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్?, స్కాలర్?షిప్?లు విడుదల చేయాలని డిమాండ్? చేశారు. సమాచారం అందుకున్న నాల్గో టౌన్? పోలీసులు వెంటనే స్పందించారు. పీడీఎస్?యూ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీ?స్?స్టేషన్?కు తరలించారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను కొనసాగించాలి

## పగడాల సతీష్ రెడ్డి



**పినపాక ఆగష్టు 17(మీడియా టుడే ):**

పేద మధ్యతరగతి కుటుంబాలలోని ఆడబిడ్డల కళ్యాణం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని మండల బి ఆర్ ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్ నందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసా కు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ఉద్దేశపూర్వకంగా ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. పేద ,నిరుపేద , మధ్యతరగతి కుటుంబాల లోని ఆడబిడ్డల పెళ్లిళ్లు కుటుంబ సభ్యులకు భారం కాకూడదని సదుద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 లో ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టి పగడ్బందీగా అమలు చేశారని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి తో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, బంగారం సంగతి దేవుడెరుగు ఉన్న పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా టుడే కథనంతో అప్రమత్తత

**నయారా బంక్‌లో బాటిళ్లకు నో! - బాటిళ్లలో పెట్రోల్ ఇవ్వబోమంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు**

**భద్రతా నిబంధనలపై పత్రిక కథనంతో స్పందన?**







**ఉప్పల్, ఆగస్టు 17 (మీడియా టుడే ప్రతినిధి సురేష్ ఇడపాక)**

చిలకానగర్‌లోని నయారా పెట్రోల్ బంక్‌లో ప్లాస్టిక్ బాటిళ్లలో పెట్రోల్ నింపుతున్న దృశ్యాలపై మీడియా టుడేలో ప్రచురితమైన కథనం అనంతరం బంక్ వద్ద తాజాగా "బాటిళ్లలో పెట్రోల్ ఇవ్వబడదు" అంటూ ప్రత్యేక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో పత్రిక కథనం తర్వాత బంక్ యాజమాన్యం అప్రమత్తమైందా? అనే చర్చ స్థానికంగా మొదలైంది. పెట్రోల్ అత్యంత మండే ఇంధనం కావడంతో బాటిళ్లలో పెట్రోల్ ఇవ్వడంపై భద్రతా ప్రమాణాలు, బంక్ యాజమాన్యం బాధ్యత, అధికారుల పర్యవేక్షణపై మీడియా టుడే గతంలో ప్రశ్నలు లేవనెత్తింది. తాజాగా బంక్ వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం ఆ కథనానికి వచ్చిన స్పందనగా భావించవచ్చా? లేక సంబంధిత అధికారుల సూచనల మేరకు ఏర్పాటు చేశారా? అనేది తెలియాల్సి ఉంది.ఏదేమైనా బంక్ వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం స్వాగతించదగిన చర్యేనని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే బోర్డుతో పాటు భద్రతా నిబంధనలు క్షేత్రస్థాయిలోనూ కచ్చితంగా అమలయ్యేలా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బంక్ యాజమాన్యం, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు.మీడియా టుడేలో వచ్చిన కథనం అనంతరం బంక్ వద్ద కనిపించిన ఈ మార్పు.. ప్రజా సమస్యలపై మీడియా ప్రశ్నిస్తే సంబంధిత వర్గాలు అప్రమత్తమై చర్యలు తీసుకునే పరిస్థితికి నిదర్శనంగా నిలుస్తోంది.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 17**

కేరళ రాష్ట్రంలో క్విజ్ లో సావర్కర్ గురించి ప్రశ్న అడిగిన ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడం అన్యాయం.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం.జిల్లా అధ్యక్షులు నల్ల కిషన్ రెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి డింగరి మధుసూదనాచారిస్వాతంత్ర్య వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్‌కు సంబంధించిన ప్రశ్న అడిగినందుకు ఉపాధ్యాయుడు శ్రీ గురు ప్రసాద్ సస్పెన్షన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి.అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ దేశవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది ఉపాధ్యాయుల జాతీయ సంఘం. విద్య అనేది కేవలం జ్ఞానార్జన కోసం మాత్రమే కాకుండా, జ్ఞానబోధ (జాతీయ స్పృహ),జాతీయ (చరిత్ర/లక్షణం), సాంస్కృతిక ఆత్మగౌరవం మరియు కర్తవ్యబోధను పెంపొందించే ప్రధాన సాధనమని మేము దృఢంగా నమ్ముతున్నాము. కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కుంబ్లా సబ్-డిస్ట్రిక్ట్‌లో నిర్వహించిన పాఠశాల స్థాయి సోషల్ సైన్స్ ఫ్రీడమ్ క్విజ్‌లో స్వాతంత్ర్య వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్‌కు సంబంధించిన ప్రశ్న అడగడం వల్ల, ప్రశ్నల రూపకల్పనతో సంబంధం ఉన్న ఉపాధ్యాయుడు శ్రీ గురు ప్రసాద్‌ను సస్పెండ్ చేసిన సంఘటనదేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గంలో తీవ్ర ఆందోళన కలిగించింది. మహాసంఘ్ ఈ చర్యను తీవ్ర పదజాలంతో ఖండిస్తోంది.స్వాతంత్ర్య వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ముఖ్యమైన చారిత్రక వ్యక్తిత్వం. ఆయన విప్లవ జీవితం,బ్రిటిష్ ప్రభుత్వం విధించిన కఠినమైన శిక్షలు మరియు అండమాన్ సెల్యులర్ జైలులో ఆయన కారాగారవాసం చారిత్రక అధ్యయనంలో సహజమైన భాగం. ఆయన ఆలోచనలతో ఏకీభవించవచ్చు లేదా విభేదించవచ్చు అయినప్పటికీ, సావర్కర్‌పై ప్రశ్న అడగడం నేరమూ కాదు,క్రమశిక్షణా రాహిత్యమూ కాదు మరియు ఏ రాజకీయ సిద్ధాంత ప్రచారమూ కాదు. ప్రశ్నేమైనా వాస్తవిక లేదా భాషా పరమైన లోపం ఉంటే దానిని సవరించవచ్చు; దీనికోసం ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం తగినది మరియు అనుపాతమైన చర్య కాదు.భారత స్వాతంత్ర్య ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీ లేదా సిద్ధాంతానికి చెందినది కాదు. గాంధీ,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్,సర్దార్ పటేల్,లోకమాన్య తిలక్,అరవిందో, సావర్కర్ మరియు లెక్కలేనన్ని అజ్ఞాత దేశభక్తుల త్యాగం మరియు బలిదానం ద్వారా దీని జాతీయ గాథ నిర్మించబడింది. విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమ వివిధ ధారలు మరియు ప్రముఖ వ్యక్తిత్వాల సమగ్ర అధ్యయనాన్ని అందించడం విద్య యొక్క బాధ్యత.ఈ ప్రకరణంలో మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రశ్నపత్రాన్ని సంబంధిత సబ్-డిస్ట్రిక్ట్ విద్యాధికారి ఆమోదం పొందిన తర్వాతే వివిధ పాఠశాలలకు పంపిణీ చేసినట్లయితే, ఏదైనా లోపానికి కేవలం ప్రశ్నలు తయారు చేసిన ఉపాధ్యాయుడిని మాత్రమే బాధ్యుడిగా చేయడం సముచితం కాదు. ప్రశ్నల తయారీ, మూలం,పరిశీలన మరియు ఆమోదం ప్రక్రియ అంతటిపై నిష్పక్షపాత విచారణ జరగాలి. ఏదైనా వాస్తవిక లోపం ఉంటే దానిని సరిదిద్దవచ్చు మరియు సంబంధిత ఉపాధ్యాయుడు మరియు అధికారుల నుండి వివరణ కోరవచ్చు. విచారణ పూర్తి కాకముందే సస్పెన్షన్ వంటి కఠినమైన చర్యలు ఉపాధ్యాయ వర్గంలో భయం మరియు స్వీయ-సెన్సార్‌షిప్ వాతావరణాన్ని సృష్టిస్తాయి.ఒక చారిత్రక వ్యక్తిత్వానికి సంబంధించిన ప్రశ్నను కేంద్రంగా చేసుకుని ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం స్పష్టమైన సైద్ధాంతిక మరియు రాజకీయ నిర్ణయం గా ఉంది.దీనిని అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ తీవ్రంగా ఖండిస్తోంది. విద్యను రాజకీయ ఒత్తిడి లేదా రాజకీయ లాభం కోసం ఒక సాధనంగా మలచకూడదు. ఉపాధ్యాయుడి బాధ్యత విద్యార్థులను ఏ ప్రత్యేక సిద్ధాంతం వైపు నడిపించడం కాకుండా,వారిని ప్రశ్నలు అడగడానికి, తర్కించడానికి, ఆధారాలను పరిశీలించడానికి మరియు వివిధ దృక్పథాలను అర్థం చేసుకోవడానికి సమర్థులుగా తీర్చిదిద్దడం. నిర్భయ పౌరుల నిర్మాణానికి నిర్భయ ఉపాధ్యాయులు అవసరం.స్వతంత్ర భారతదేశంలో వివిధ




ప్రభుత్వాలు మరియు రాజకీయ సిద్ధాంతాల ద్వారా సావర్కర్‌ను పబ్లిక్ లైఫ్‌లో చారిత్రక వ్యక్తిత్వంగా గుర్తించడం జరిగిందనేది కూడా ఆలోచించదగ్గ విషయమే.పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయానికి వీర్ సావర్కర్ పేరు పెట్టారు,మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆయన గౌరవార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేశారు అలాగే పార్లమెంట్ భవనంలో ఆయన చిత్రం ప్రతిష్ఠించబడింది. ఇటువంటి స్థితిలో పాఠశాల క్విజ్‌లో సావర్కర్ పేరు రావడం తీవ్రమైన విద్యాపరమైన నేరం ఎలా అయింది అనేది ఆలోచించవలసిన ప్రశ్న.ప్రముఖ వ్యక్తిత్వాలు మరియు చారిత్రక సంఘటనలను చరిత్ర నుండి తొలగించే బదులు వాస్తవాలు, ఆధారాలు మరియు చారిత్రక సందర్భం ఆధారంగ భోదించాలని మా స్పష్టమైన అభిప్రాయం. చరిత్రను రాజకీయ కోణంలో చూడకూడదు మరియు విద్యను సైద్ధాంతిక ఒత్తిడి నుండి విముక్తంగా ఉంచాలి.అందువల్ల,అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ ఈ అంశాన్ని తీసుకుని, శ్రీ గురు ప్రసాద్ సస్పెన్షన్‌ను తక్షణమే మరియు బేషరతుగా ఉపసంహరించు కోవాలని మరియు ఆయనను గౌరవప్రదంగా సర్వీసులో పునరుద్ధరించాలని కేరళ ప్రభుత్వాన్ని కోరవలసిందిగా అభ్యర్థిస్తున్నాము అలాగే,ఈ వ్యవహారం మొత్తంపైన నిష్పక్షపాత విచారణ జరిగేలా చూసి, ఉపాధ్యాయుల విద్యా స్వాతంత్ర్యం, భావప్రకటన స్వాతంత్ర్యం మరియు గౌరవాన్ని పరిరక్షణ చేయాలి.

## ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**మాల మహానాడు నేతల డిమాండ్**




**నేలకొండపల్లి ఆగస్టు 17 ఇడియట్ టుడే ప్రతినిధి**

ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ మాల మహానాడు జేఏసీఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మాలల మహా గర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన మాలల మహా గర్జన సభలో మాల మహానాడు నేతలు గుంతేటి వీరభద్రం పల్లా రాజశేఖర్ లింగాల రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల విధానం వల్ల మాలలు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఎంపరికల్ డేటా ఆధారంగా విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రంగాలలో షెడ్యూల్డ్ కులాల స్థితిగతులను సమగ్రంగా సర్వే చేసి తాజా జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేపట్టకుండా హడావుడిగా రాజకీయ ప్రయోజనాల కోసం అసంబద్ధంగా అన్యాయంగా షెడ్యూల్డ్ కులాలను వర్గీకరించి అశాస్త్రీయమైన రోస్టర్ విధానంతో మాలలకు విద్యా ఉద్యోగాలలో తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం పున సమీక్షించి మాలలకు షెడ్యూల్డ్ కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మాలలు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు షెడ్యూల్డ్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచి ఎస్సీ కులాల అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఖమ్మం కలెక్టర్ టీఎస్ దివాకర్ గారికి వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మేక తొట్టి కాంతయ్య దామల్ల సత్యం బిందె రమేష్ తోగరు భాస్కర్ మెట్టు వెంకటేశ్వర్లు కొరివి దయానంద్ కరాటే వేణు చింతపల్లి వెంకన్న దారా ఏసురత్నం పిల్లి మల్లికార్జున్ కొప్పుల రాములు నారుమళ్ళ వెంకన్న జమ్మి వీరబాబు అంతోటి బుచ్చయ్య రెంటాల ప్రసాదు తలారి నాగభూషణం దాసరి శ్రీను నామా యేసు రత్నం బందెల ప్రకాశం గండమాల అంజి పెరుమాళ్ళపల్లి ప్రసాద్ గుమ్మడి కనకరాజు దామల్ల అశోక్ కొప్పుల నరసింహారావు రామారావు దుంపల ప్రకాశం కందుల చిన్నప్ప గుంతేటి వెంకటేశ్వర్లు చింతమాల సుందర్రావు కర్లపూడి శీను దుంపల నాగరాజు నాగటి గోపాల్ ఇ గడ్డయ్య పప్పుల నాగేశ్వరరావు ఎర్ర గంగాధర్ సురేష్ కె వెంకటరత్నం సుభాషిని మేరీ వీరభద్ర జయ. నేలకొండపల్లి మండల మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం. మాజీ అధ్యక్షుడుబైరం సుందర్రావు. గంటల క్రీస్తు దాసు. బైరం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 17:**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన పురాణం లక్ష్మణ్ మోకాలు సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేదనే విషయాన్ని సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి ద్వారా లక్ష రూపాయలు ఎల్ఓసి మంజూరు చేసి బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## సంక్షేమ పథకాలను నీరుగారుస్తున్నారు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 17:**
రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద పట్టణ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సోమవారం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అప్పటి సిఎం కేసీఆర్ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, అర్హులైన వృధులకు, బీడి కార్మీకులకు ఆసరా పించన్లు అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని...రైతు భీమా ప్రీమియంను వెంటనే చెల్లించాలని, రైతులకు ఎలాంటి ఆంక్షాలు లేకుండా యూరియాను, విద్యార్థులకు నిలిపివేసిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని.... లేనియడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ఈ కార్యకమంలో మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి , కౌన్సిలర్లు రాకేష్ నాయక్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, నాయకులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, కొయ్యాడి మహిపాల్, మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, నాగరాజు, గంగాధర్, ఎనుగంటి రవి, సుధీర్ రెడ్డి, కన్నక మహేందర్, అత్తినేని గంగారెడ్డి, చాంద్ పాషా, దివాకర్ రెడ్డి, ప్రశాంత్ రావు, రాజేందర్ గౌడ్, కోసరి మహేష్, మురళి, రమాపతి రావు, రాజేశ్వర్రావు, రోట్టె శ్రీను, శివనీతి గంగారెడ్డి, సోహైల్, సుతారి తిరుపతి, నరేష్, నవీన్, షాకీర్, గంగమల్లయ్య, సత్యనారాయణ, అనుమల్ల మహేష్, రాంప్రసాద్, జానా గంగాధర్, మహేందర్ యాదవ్, కట్కం సాయి, రాజేష్, కొమ్ముల గంగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జలపతిరెడ్డి, రమణారెడ్డి, నరేష్ గౌడ్ , చంద్రయ్య, రాంచంద్రరావు, తిరుపతిరెడ్డి, చిలక శ్రీను, పురుషోత్తం, నాగుల మహేష్, పడాల సత్యం, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 17:**
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా సోమవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో, పట్టణంలోని శివాలయం, మార్కండేయ దేవాలయంలో పంచమి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కలు తీర్చుకున్నారు. ఉదయం నుండే ఆలయాలలో భక్తులు బారులు తీరారు. అభిషేకములు, అర్చనలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగాలయంలో మాజీ ఎంపిపి లావుడ్యా సంధ్యారాణి సురేందర్, తహసిల్దార్ నాగార్జున, ఎంపిడిఓ చిరంజీవి, ఎంపిఓ సుష్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు చింతలపెల్లి విజయ గంగారెడ్డిలు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈఓ విక్రమ్, చైర్మన్ దానవేని రాము, పల్లపు వెంకటి, ముక్కెర ముత్యం, సత్యనారాయణ రావు, సతన్న, మీనుగు అంజయ్య, తునికి రంజిత్, చంద్ర శేఖర్, రాజేష్, బత్తిని రాజేశం, రాజశేఖర్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 17:**
సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్ అన్నారు. రాయికల్ పట్టణంలో సోమవారం మాట్లాడుతూ అర్హులైన నిరుపేద ఆడ బిడ్డ కుటుంబానికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ హైకోర్టు పిటిషన్ తోనే జాప్యం ఏర్పడిందని తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేయడం విడ్డురంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లను, పెన్షన్ ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఏళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ప్రస్తుతం 7రకాల పింఛన్లకు అర్హుల నుండి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా ప్రజలు సంతోషంగా దరఖాస్తులు చేసుకోగా... నిరసనలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, బీడీ పెన్షన్ వంటి పథకాలపై దాఖలైన పిటిషన్ ప్రస్తుతం న్యాయ స్థానంలో విచారణలో ఉండగా తదుపరి విచారణను సెప్టెంబర్ 9కు వాయిదా వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కో ఆప్షన్ ఇర్ఫాన్, నాయకులు పిప్పోజి మహేందర్ బాబు, సుధావేణి మురళి, అల్లే పురుషోత్తం, సుదర్శన్, ముక్కెర ప్రసాద్, అనుమండ్ల చంద్ర తేజ, కాసవేని రాజేష్, గట్టు నవీన్, కొత్తపెల్లి అరవింద్, కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వినతుల వెల్లువ

### 42 వినతుల స్వీకరణ







**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 17:**
రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. మండల వ్యాప్తంగా భూ సమస్యలు, పింఛన్లు, ఉపాధి, గృహాలు, రెవెన్యూ, తాగునీరు, రహదారులు తదితర సమస్యలపై 42అర్జీలు వచ్చినట్టు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. 24 మంది అధికారులు హజరైనట్లు తెలిపారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు రాజమౌళి... రాయికల్-రామాజిపేట, రాయికల్-మైతాపూర్ వంతెనల నిర్మాణం పూర్తి చేయాలని, రాయికల్-ఇటిక్యాల మధ్య వంతెన నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. బిఆర్ఎస్ మూటపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిలిపివేసిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. భూపతిపూర్ మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారుల మధ్య సమన్వయ లోపంతో విద్యుత్ సమస్యలు వస్తున్నాయని... వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. మైతాపూర్ గ్రామంలో పలు వార్డులలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, గన్నే గుట్ట దుర్గాదేవి దేవాలయం వద్ద బస్సులు ఆపాలని బుస గంగామల్లయ్య, అనుమల్ల సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు.

# నకిలీ విగ్రహంతో మోసం.. ఆరుగురు అరెస్ట్

**లక్ష్మీదేవి విగ్రహం పేరిట మోసయత్నం**

**అరుదైన రాయి అంటూ అమాయకులకు వల**

**టాస్క్‌ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడి**

**విగ్రహం, వాహనం, ఫోన్లు స్వాధీనం**



**హైదరాబాద్, ఆగస్టు 17**
నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, మహిమలు ఉన్నాయంటూ ప్రచారం చేసిన ఓ రాయి పేరిట అమాయకులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ఆరుగురు సభ్యుల ముఠాను హైదరాబాద్ నగర పోలీసులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్, మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల సంయుక్త చర్యలో ఈ ముఠా గుట్టురట్టైంది. నిందితుల వద్ద నుంచి నకిలీ విగ్రహం, గులాబీ రంగు రాయి, వాహనం, మొబైల్ ఫోన్లు సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ గాయక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించిన వివరాల ప్రకారం, కాటేదాన్‌లోని లక్ష్మిగూడ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు నకిలీ పురాతన వస్తువులను అధిక ధరలకు విక్రయించేందుకు కొనుగోలు దారుల కోసం ఎదురుచూస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి దాడి నిర్వహించాయి. విచారణలో మహబూబ్ నగర్ జిల్లా నవాబ్‌పేటకు చెందిన కేతావత్ రాజు అలియాస్ కట్టప్ప, హైదరాబాద్‌కు చెందిన పి. నరసింహ, వడత్య కుమార్, ప్రవీణ్ సింగ్, మంగళి బసవ నరేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన చల్లా రవి కలిసి ముఠాగా ఏర్పడినట్లు తేలింది. ప్రజలను నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యవహారాన్ని నడిపినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల దర్యాప్తులో 2024లో పి. నరసింహ అనే వ్యక్తి నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహాన్ని రూ.10 లక్షలకు కొనుగోలు చేసి మోసపోయినట్లు వెల్లడైంది. అనంతరం ఆ విగ్రహాన్ని ఇతరులకు అందజేసి, దానికి దివ్యశక్తులు ఉన్నాయని, అదృష్టాన్ని తీసుకొస్తుం దని ప్రచారం చేస్తూ అమాయకులకు కోట్ల రూపాయలకు విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు తెలిసింది. ఇదే సమయంలో కేతావత్ రాజు తన వద్ద ఉన్న గులాబీ రంగు రాయిని అత్యంత అరుదైనదిగా, ప్రత్యేక శక్తులు కలిగినదిగా ప్రచారం చేసి అధిక ధరలకు అమ్మాలని యత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు వస్తువులను ఉపయోగించి కొనుగోలుదారులను మోసం చేసే ప్రయత్నం జరుగుతుండగానే పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి ఒక నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, ఒక గులాబీ రంగు రాయి, ఒక కారు, ఐదు మొబైల్ ఫోన్లు, మూడు రసాయన ద్రావణాల సీసాలు, రెండు ఎరుపు రంగు తువాళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఇలాంటి మహిమలు, దివ్యశక్తుల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## ఆటో డ్రైవర్ ఇంట్లో రూ.3 కోట్లు

**తుపాకీ ఫొటోతో పోలీసులకు సమాచారం**

**ఆయుధాల కోసం వెళ్లిన అధికారులకు షాక్**

**ఇంట్లో నగదు సంచులు స్వాధీనం**

**డబ్బు మూలాలపై దర్యాప్తు ముమ్మరం**

**సాగర్, ఆగస్టు 17**
సామాజిక మాధ్యమాల్లో తుపాకీ పట్టుకుని దిగిన ఫొటోను ఓ యువకుడు పంచుకోవడంతో ప్రారంభమైన అనుమానం చివరకు కోట్ల రూపాయల నగదు స్వాధీనానికి దారితీసింది. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆటో డ్రైవర్ ఇంట్లో మారణాయుధాలు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టగా, ఆయుధాలు కాకుండా భారీ మొత్తంలో నగదు బయటపడింది. సాగర్ జిల్లా గోపాల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న రాజేశ్ అహిర్వార్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల అతని కుమారుడు సౌరభ్ అహిర్వార్ తుపాకీతో దిగిన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాడు. ఆ ఫొటో వేగంగా వైరల్ కావడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. అతని వద్ద అక్రమ ఆయుధాలు ఉన్నాయనే ప్రచారం విస్తరించడంతో పలువురు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. అనుమానితుడి ఇంటికి చేరుకుని క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఇంటి ప్రతి మూలను పరిశీలించినప్పటికీ ఎలాంటి తుపాకులు లేదా ఇతర ఆయుధాలు లభించలేదు. అయితే సోదాల సమయంలో పెద్ద మొత్తంలో నగదు సంచులు కనిపించడంతో అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఇంత పెద్ద మొత్తంలో నగదు కనిపించడంతో పోలీసులు నగదు లెక్కించే యంత్రాలను తెప్పించారు. సుమారు ఐదు గంటలపాటు సాగిన లెక్కింపులో మొత్తం నగదు విలువ రూ.3 కోట్లుగా తేలింది. అనంతరం ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత పత్రాలను పరిశీలించడం ప్రారంభించారు. నగదు మూలాలపై ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులను పోలీసులు ప్రశ్నించారు. అయితే ఆ డబ్బుతో తమకు ఎలాంటి సంబంధం లేదని వారు తెలిపారు. భోపాల్‌లో ప్రభుత్వ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తమ బంధువుకు చెందిన నగదేనని, తాము కేవలం ఇంట్లో ఉంచినట్లు మాత్రమే పేర్కొన్నట్లు సమాచారం.